

ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 18 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 151 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## గుట్టుగా నగదు లావాదేవీలు

పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలపై ఐటి కన్ను




## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా

# వైద్యుల ఆందోళన

### విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు

### కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు




**న్యూఢిల్లీ,ఆగస్ట్17:**

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్టాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై

# సీఎం సమీక్ష

### కొత్త హైకోర్టు నుంచి మెట్రో మార్గాల అన్వేషణ



**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):** ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ రూట్ మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ప్రణాళికలు చేయాలన్నారు.

## దసరా నుంచి

# స్కిల్ వర్సిటీలో శిక్షణ

### అందుబాటులోకి దాదాపు 20 కోర్సులు

### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతికుమారి వెల్లడి



## రుణమాఫీపై శ్వేతపత్రం

# విడుదల చేయాలి

-రుణమాఫీపై తప్పుడు లెక్కలతో బురిడీ
-గ్రామాల్లో రైతులు తిరగబడుతున్నా చలనం లేదు
-ఏ గ్రామానికైనా వెళ్లి చర్చించడానికి నేను సిద్ధం
-పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రాజీనామా గురించి అడగాలి
-ఎదురుదాడితో నిజాలు దాచలేరని హరీష్ రావు ఘాటు విమర్శలు



**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి తొండి చేయడంలో తోపు.. బూతులు తిట్టడంలో టాప్ అని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ రెండు విషయాల్లో ఆయన్ను కొట్టేవాడు లేరని విమర్శించారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు భేషరతుగా రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రుణమాఫీ కాలేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని..

## మట్టి వినాయకులనే

# పూజించండి

### పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

### అధికారులతో చవితి నిమజ్జనం, ఏర్పాట్లపై సమీక్ష

### లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తామని పొన్నం హామీ



## మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

### సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై భట్టి సమీక్ష


**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):**

సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు.



## యధావిధిగా విద్యుత్ బిల్లులు చెల్లింపు

### డిజిటల్ పేమెంట్స్‌కు మళ్లీ అనుమతి



**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):**

తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగదారులకు కష్టాలు తప్పాయి.రెండు నెలలుగా పడుతున్న సమస్యకు పరిష్కారం లభించింది. చేసిన తప్పును తెలుసుకున్న డిస్కంలు దారిలోకి వచ్చాయి. ఎప్పటి మాదిరిగానే డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా చెల్లించవచ్చని సెలవిచ్చాయి. డిజిటల్ పేమెంట్ యాప్స్ వచ్చిన తర్వాత కరెంటు బిల్లులు చెల్లించడం చాలా సులభమైపోయింది. అంతకు ముందు ఈ బిల్లు చెల్లించేందుకు పెద్ద యుద్ధాలే జరిగేవి. అయితే ఈ మధ్య కాలంలో డిస్కంలు తీసుకున్న నిర్ణయం చాలా వివాదాస్పదమైంది. డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా బిల్లులు చెల్లించడానికి వీల్లేదని చెప్పడంతో

## ప్రధాని మోడీతో

# చంద్రబాబు భేటీ

**ఆర్థిక అంశాలపైనే ప్రధానంగా చర్చ**

**పోలవరం, రాజధానికి నిధులపై ప్రస్తావన**

**రుణపరిమితి పెంచాలని విన్నవించినట్లు సమాచారం**

**పలువురు కేంద్రమంత్రులతోనూ చర్చలు**



న్యూఢిల్లీ,ఆగస్ట్17:

ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చించినట్టు సమాచారం. ముఖ్యంగా రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరినట్లు తెలుస్తోంది.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. ఆయా నిధుల మంజూరుపై ప్రధానితో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం

# ప్రాచీన చారిత్రక కట్టడాల పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం


## రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి
## కాకతీయుల శిల్పసంపదకు ప్రతీక
## అద్భుత వనమూలికలకు రామగిరిఖిల్లా నిలయం
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 17 అక్షరం న్యూస్**

ప్రాచీన చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కట్టడాల పరిరక్షణలో రాష్ట్ర పాలకులు ఘోరంగా విఫలం అయ్యారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 22కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరిఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ 12వ శతాబ్దంలో కాకతీయులకాలంలో రామగిరికొండపై నిర్మించిన రామగిరికోట కాకతీయుల శిల్ప సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస్తుందన్నారు దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న కోటను వీక్షించడానికి శ్రావణమాసంలో పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చి ఇక్కడి రాతి కట్టడాలు శిల్ప కళానైపుణ్యాన్ని చూసి ఆనందపడుతారని తెలిపారు గొప్ప సంస్కృత కవులలో ఒకరైన కాళిదాసు రామగిరికోట ద్వారా మేఘదూత గేయ పద్యాన్ని రచించారని వివరించారు. రామాయణ కావ్యంలో సైతం రామగిరికోట ప్రస్తావన ఉందని పేర్కొన్నారు కోట ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఔషధ మొక్కలు లభిస్తున్నాయని ఔషద మొక్కల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ అడవిని ఔషధమొక్కల సంరక్షణ కేంద్రంగా ప్రకటించాలని సూచించారు

**పట్టించుకోని జిల్లా నేతలు**

ప్రాచీన చరిత్రకు ఆధారభూతంగా నిలుస్తున్న కట్టడాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సురేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జిల్లా నుండి జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పే



నేతలు ఉన్నప్పటికీ రామగిరిఖిల్లా పట్ల వివక్ష్య చూపడం అన్యాయమన్నారు. నిత్యం అద్భుత ఖిల్లా మీదుగా ప్రయాణించే మంత్రులకు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

ప్రభుత్వం యుద్ధప్రతిపాదనలు చేయాలి

చారిత్రక కట్టడాల పరిరక్షణ అంశంలో కేంద్రంలోని బిజెపి సర్కారు సానుకూలంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే జాతీయ కట్టడాల పరిరక్షణ జాబితాలో రామగిరిఖిల్లాకు స్థానం లభిస్తుందని సురేష్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తమవంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు దక్కుతుంది...

**– బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 17 (అక్షరం న్యూస్)**

ఉత్తమ సేవలందించే వారికే ప్రజలనుండి, ప్రభుత్వాలనుండి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.రామక్రిష్ణకాలనీ గ్రామస్థాయిలో విధులు నిర్భహిస్తున్న అంగన్వాడి ఉద్యోగులు ఫరీదా,గంగు సునీత,చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ (1098) జిల్లా కో–ఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఆవుల సంపత్ లను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటుగా యంత్రాంగం ప్రశంసాపత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వారికి శాలువాలతో సన్మానం చేసి, మిఠాయిలు తినిపించి అభినందించారు.ప్రజలకు మరిన్ని సేవలంధించి రాష్ట్ర స్థాయిలో పేరొచ్చేలా కృషి చేయాలని,గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంటూ సహకరిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎడ్ల భూంరెడ్డి, వేల్పుల ఓదయ్య, రావులకారి రాజు, కిన్నెర ముత్తిలింగం,దుర్గుంటి శేఖర్ రెడ్డి,శాబోలు గణేష్,సిద్ధ శ్రీనివాస్,పండుగ రాజయ్య,నిమ్మకాయల కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజశేఖర్ ను ప్రభుత్వం సస్పెండ్ చేయాలి

**–నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ**



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 17 అక్షరం న్యూస్:**
మంథని ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజశేఖర్ ను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో జెండా పండుగ సందర్భంగా డాక్టర్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ వర్కర్ గా పని చేస్తున్న విష్ణు భక్తుల పూర్ణిమను నా బూట్లలో ఇసుక ఉంది తుడిచి శుభ్రం చేయాలని ఆ డాక్టర్ చెప్పడంతో అంతమందిలో ఏం చేయాలో తెలియక ఆ కాంట్రాక్టు వర్కర్ పూర్ణిమ బూట్లలో ఇసుక దులిపి బూట్లను తుడిచిందని ఇలాంటి చాకిరి చేయించుకునే డాక్టర్ ను చూస్తే సమాజం తలదించుకునేలా ఉంది అన్నారు. ఈ డాక్టర్ వ్యవహారం చూస్తే వెనకట పెత్తందారి వ్యవస్థ గుర్తుకొస్తుందని ఆయన అన్నారు. పూర్ణిమ భర్త మృతి చెంది కాంట్రాక్టు లేబర్గా ఆసుపత్రిలో పనిచేస్తూ తమ పిల్లలను పోషించుకుంటుందని డాక్టర్ పూర్ణిమతో బూట్లు తుడిపించడం పట్ల జిల్లా కలెక్టర్ స్పందించాలి అన్నారు. ఈ విషయంపై మహిళా కమిషన్ మా రాష్ట్ర నాయి బ్రాహ్మణ నాయకులు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రేమ్ సాగర్, వంశీకృష్ణ, నాగేష్, వెంకటేష్, అన్వేష్, సదానందం, రమేష్ తదితరులు ఉన్నారు.

## కల్వచర్ల పాఠశాలలో వృక్ష రక్షాబంధన్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 17 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం కల్వచర్ల లోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ వృక్ష రక్షాబంధన్ మరియు రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బయాలజీ ఉపాధ్యాయుడు గసిగంటి దేవేందర్ పర్యవేక్షణలో విద్యార్థులందరూ పర్యావరణహిత రాఖీలు తయారు చేసి పాఠశాలలోని మొక్కలు నాటి మిగతా మొక్కలన్నింటికీ రాఖీలు కట్టి వృక్షాల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని గొప్పగా చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శోభన్ రావు, మిగతా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 17 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం నాగేపల్లి ఏ బ్లాక్ కు చెందిన బోనగిరి పద్మ– లింగయ్య దంపతులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం తమ వంతుగా 5016 రూపాయలు విరాళంగా తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్ చేతికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పొన్నం రామన్న గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గద్దల శంకర్, నిమ్మల రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## కాళ్లకు ఉన్నా బూట్లు మహిళతో తూడిపించడం అవమానకరం

**మంథని సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి**

**పెద్దపల్లి కలెక్టర్ కి ఫిర్యాదు**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 17 అక్షరం న్యూస్**
మంథని సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు పరమేష్ నాయకులు గొల్లపల్లి రాజమల్లు డిమాండ్ చేశారు పెద్దపల్లి కలెక్టర్ కి శనివారం వినతిపత్రం అందజేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున హాస్పిటల్ లో పని చేసే కాంట్రాక్టు కార్మికురాలు నాయిబ్రాహ్మణ సోదరి విష్ణు భక్తుల పూర్ణిమ పట్ల డాక్టర్ వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు మూడు నెలలు క్రితం భర్త శ్రీనివాస్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ మరణించడంతో ఇద్దరు ఆడపిల్లలతో బ్రతుకు బండి నడపడానికి పూర్ణిమ పేషంట్ కేర్ బాధ్యతలు తీసుకుందని అన్నారు సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ స్వాతంత్ర దినోత్సవం రోజున పూర్ణిమచే కాళ్లకు ఉన్న బూట్లను తుడవమని బూట్లలో ఉన్న ఇసుకను తీయమని బ్రిటిష్ దొరల వలే హుకుం చేసి తుడిపించడం అన్యాయమన్నారు స్వాతంత్ర దినోత్సవం రోజునే ఒక మహిళా సోదరి పట్ల అవమానకరంగా వ్యవహరించిన సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు నాయకులు మంథని సురేష్ సంపత్ సమ్మెట మల్లేష్ మంథని లక్ష్మణ్ బొమ్మకంటి మల్లేష్ మంథని హరీష్ సొన్నాయిటెంకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి.



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 17 అక్షరం న్యూస్**
కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కాలేజ్‌లో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం ఘటనకు బాధ్యలను కఠినంగా శిక్షించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు నారగోని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. వైద్య వృత్తిదారుల భద్రతపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని అన్నారు. వైద్యుల రక్షణకు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నిరోధానికి అవసరమైతే చట్టసవరణ చేయాలన్నారు. వైద్య సంస్థలలో మెరుగైన భద్రతా చర్యలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని, నేరస్థులకు శిక్ష పడేలా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు గుండేటి రాజేష్,మంథని రఘు, నోమూరి శ్రీధర్, మడిపల్లి బాపయ్య, రవి,చిగురు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ సూపర్ న్యూమరరీ సీట్ల ప్రవేశాల కోసం రెండవ చివరి దశ కౌన్సిలింగ్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 17 అక్షరం న్యూస్:**
2024–25 సంవత్సరానికి మంథని–జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో కేటాయించిన సూపర్ న్యూమరరీ బీటెక్ సీట్ల ప్రవేశాల ప్రక్రియలో భాగంగా మొదటి దశ కౌన్సిలింగ్ లో మిగిలిపోయిన 25 సీట్లకు రెండవ దశ( సెకండ్ ఫేజ్) మరియు చివరి కౌన్సెలింగ్ తేది 20 ఆగస్టు 2024 మంగళవారం నాడు ఉదయం 10:00 గంటలకు అదే కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడునని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెంలోని కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మిగిలిపోయిన 10 సూపర్ న్యూమరరీ సీట్లకు రెండవ దశ(సెకండ్ ఫేజ్) కౌన్సెలింగ్ తేది 22 ఆగస్టు 2024 గురువారం నాడు ఉదయం 10:00 గంటలకు అదే కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడునని వారు అన్నారు.ఈ సీట్లు మెరిట్ ప్రాతిపదికన సింగరేణి అధికారుల, ఎన్.సి.డబ్ల్యూ.ఎ. ఉద్యోగుల పిల్లలకు కేటాయించబడునని, కావున అర్హతగల సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలు సంబంధిత ధృవీకరణ పత్రాలతో నిర్దేశించిన సమయానికి కౌన్సిలింగ్ కి హాజరు కావాలని వారు కోరారు.



## ప్రజ్వల్ అపరేషనుకు ఆర్థిక సాయం 40 వేల చెక్కు అందజేత...!

**మేముసైతం అంటూ ఆర్థికసాయం అందించిన దాతలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 17 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అరేపల్లి గ్రామానికి చెందిన నడిగొట్ల రాజేష్ కొడుకు ప్రజ్వల్ ప్రమాదవశత్తు బిల్డింగ్ రెండవ అంతస్తు పైనుండి కింద పడడంతో సలాకలు తలలో గ్రుచ్చుకోవడంతో హుటా హుటిన హైదరాబాద్ తరలించమని డాక్టర్లు సలహా ఇవ్వడంతో హైదరాబాద్ రెయిన్బో హాస్పిటల్ వారు ఆపరేషన్ కు దాదాపు 20లక్షలు ఖర్చు అవుతుందని తెలియజేయడంతో దిక్కు తోచనిస్థితిలో వున్న రాజేష్ మిత్రులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించడంతో ట్రస్టు వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా 24 గంటలు గడవక ముందే దాతలు మేము సైతం అంటూ మానవతా దృక్పథంతో స్పందించి దాదాపు 40వేల వరకు విరాళాల రూపంలో అందించడంతో ఇట్టి డబ్బులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అరెపల్లి వెళ్లి 40వేల రూపాయల చెక్కు ప్రజ్వల్ తాత నడిగొట్ల లింగయ్య కి అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. అరెపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజ్వలుకు వచ్చిన కష్టం తమ కష్టంగా భావించి దాతలు విరాళాల రూపంలో అందించిన పెద్దమొత్తాన్ని శనివారం రోజున ఆరెపల్లి గ్రామానికి వచ్చి డబ్బులు అందించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులకు, సాయం ప్రతి ఒక్కరికి అరెపల్లి గ్రామం తరపున ఋణపడి వుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, నంది సాయికుమార్, గొండ ప్రసాద్, పిన్నింటి హనుమాండ్లు, అరెపల్లి గ్రామప్రజలు గుండెకార్ల నరేష్, ఇటిక్యాల రాజు, మాంజెడి శ్రీనివాస్, ఇటిక్యాల వెంకటేష్, రంగయ్య, గుండెకార్ల లక్ష్మణ్, నడిగొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన త్రివేణి రైస్ మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 17 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలోని త్రివేణి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శుక్రవారం రోజున విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం కావడంతో శనివారం రోజున ఉదయం రైస్ మిల్లును పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సందర్శించారు. మిల్లు లో ఉన్న వరి ధాన్యం అధిక మొత్తంలో కాలిపోవడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైస్ మిల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు

**–రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**
**–ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి**
**–అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ**
**–ఓటరు నమోదు కార్యక్రమం పై రాజకీయ పార్టీలతో సమావేశం**
**–ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 17 అక్షరం న్యూస్**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఒటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారుఈ సందర్భంగా లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డిలి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారులి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఒటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వికరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని , డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను ,ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6 ,2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారులిఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18,2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఒటరు నమోదు కు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు . ఈ వీడియో కాన్ఫరెన్సు లో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హత్యాచారాల కట్టడికి కఠిన చట్టాలే మేలు !

ఓ మహిళా డాక్టర్ ప్రాణాలను కొందరు దుండగులు హరించారు. మామూలుగా ఆమె ప్రాణాలు పోలేదు. కొందరు మృగాళ్లు ఆమెపై అత్యాచారం చేసి చంపారు. కోల్‌కతా ఘటన ఇప్పుడు దేశంలో సంచలనం కలిగిస్తున్నా..పాలకుల్లో మాత్రం చలనం కలిగించడం లేదు. వారి బుర్రల్లో ఆలోచనలు రావడం లేదు. మహిళలపై అఘుఘాయిత్యాలు జరక్కుండా చూడాల్సిన బాధ్యత పాలకులదే. అత్యాచార ఘటనలో శీఘ్రంగా విచారణ చేయించి..దోషులకు ఉరిశి పడితే తప్ప అకృత్యాలు ఆగేలా లేవు. అదికూడా గల్ఫ్ దేశాల్లో లాగా బహిరంగ ఉరి విధించడమే దీనికి పరిష్కారంగా తోస్తున్నది. మహిళలను పూజించే భారత్‌లో ఇటీవల వరుస ఘటలను ఆందోళన కలిగిస్తున్నాయి. ఉన్నావ్ లాంటి ఘటనలు ఇంకా మరచిపోలేదు. దోషులకు శిక్షలు పడవన్న ధైర్యం మృగాళలో నాటుకుపోయింది. ఈ క్రమంలో వరుసగా ఉరిశిక్షలు పడితే తప్ప మార్పు రాదేమో. ఓ మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్ర రాజధానిలో ఈ ఘోరం జరిగింది. మమతా బెనర్జీ రాజ్యంలో అకృత్యాలకు కొదవలేదు. గతంలో ఆమె మంత్రి ఒకరు అనేక అకృత్యాలకు పాల్పడిన ఘటనలు చూశాం. బెంగాల్లో శాంతిభద్రలు మృగ్యం అయ్యాయి. అక్కడ ఎవరికీ రక్షణ లేదని తరచూ ఘటనలు చూస్తుంటే అర్థం చేసుకోవచ్చు. పక్కనున్న బంగ్లాదేశ్ నుంచి దుండగులు వచ్చి చేరుతున్నా పట్టించుకోకుండా... వారిని తన ఓటు బ్యాంక్‌గా మార్చు కుంటున్న తీరు కూడా ఆందోళనకు గురిచేస్తోంది. రామకృష్ణ పరమహంస,స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభషా చంద్రబోస్ లాంటి మహోన్నతులకు జన్మనిచ్చిన నేల ఇవాళ దారుణ అకృత్యాలకు నిలయంగా మారిడం దారుణం కాక మరోటి కాదు. కోల్‌కతాలోని ఓ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై కొందరు దుర్మార్గులు అత్యాచారానికి పాల్పడి, ఆపై ఆమెను హత్య చేసిన సంఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అదే సమయంలో ఈ సంఘటన ఆస్పత్రులు, వైద్యకళాశాలల్లో సిబ్బంది ఎంత అభద్రతాభావ పరిస్థితుల మధ్య పనిచేస్తున్నారో కళ్లకు కడుతోంది. రాత్రివేళ విధులు నిర్వహిస్తున్న యువ మహిళా డాక్టర్ పై ఓ సివిక్ అటెండెంట్ పాశవికంగా అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఘటనపై దేశవ్యాప్తంగా వివిధ ఆస్పత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది నిరసనలకు దిగడంతో అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కతాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం సమస్య తీవ్రతను గుర్తించాలి. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అత్యాచారం జరిగిన తీరు, నిందితుడి ఉన్మాద వైఖరి దృష్ట్యా ఈ ఉదంతం దేశమంతటినీ కదిలించి, కంటనీరు పెట్టించింది. ఉధృత స్థాయిలో నిరసనలు పెల్లుబకడానికి ఇదే కారణం. నిందితుడిని కఠినంగా శిక్షించడం అంటే ఉరి తీయాలి. బహిరంగ ఉరిని అమలు చేయాలి. అప్పుడే మృగాళ్లలో మార్పు రావచ్చు. అలాగే ఆస్పత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలకు రూపకల్పన చేయాలి. కేసును సిబిఐకి అప్పగించాలని డాక్టర్లు కోరుతున్నారు. ఇలాంటి ఉదంతం యాభై ఏళ్ళ క్రితం ముంబయిలోని కెఇఎం ఆస్పత్రిలో జరిగిన ఓ అత్యాచార సంఘటనను తలపిస్తోంది. అరుణా షాన్‌బాగ్ అనే నర్సుపై అదే ఆస్పత్రిలో పని చేసే వార్డుబాయ్ అత్యాచారం చేసి, చంపబోయాడు. ఆమె కోమాలోకి వెళ్లిపోయి, 42 ఏళ్లపాటు అదే స్థితిలో ఉండి కన్నుమూసింది. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట పడలేదనడానికి కోల్‌కతా ఉదంతమే తాజా నిదర్శనం.ఆస్పత్రులపైనా, వాటిలో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బందిపైనా దాడులు జరగడం ఇటీవలికాలంలో పరిపాటిగా మారింది. సాధారణంగా ఆస్పత్రులలో నర్సులపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల వంటివి ఎక్కువగా చోటుచేసుకుంటూ ఉంటాయి. ఇటు వైద్యులకు, అటు రోగులకు మధ్య అనుసంధానకర్తలుగా ఉంటూ, రోగిని అనుక్షణం కనిపెట్టుకుని ఉండే నర్సులపై రోగులు, వారి బంధువులు అకృత్యాలకు, అఘాయిత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు తరచూ వెలుగుచూస్తూ ఉంటాయి. మరికొన్ని సందర్భాల్లో నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళారోగులపై ఆస్పత్రి సిబ్బంది అత్యాచారాలకు పాల్పడటం లాంటి ఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. గత నెలలో గురుగ్రామ్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన విదేశీ మహిళపై అదే



ఆస్పత్రిలో పనిచేసే అటెండెంట్ అత్యాచారానికి పాల్పడ్డాడు.ఇక బీహార్ లోని చంపారన్ జిల్లాలో ఓ నర్సుపై డాక్టర్, ఇతర సిబ్బంది సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారు. ఆస్పత్రులలో జరుగుతున్న ఘోరాలకు ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమే. ప్రస్తు చట్టాల వల్ల అంతగా ప్రయోజనం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వమే పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలంటూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. చట్టాల రూపకల్పన జరిగినప్పటికీ, పని ప్రదేశాలలో భద్రతా ఏర్పాట్లు కల్పించవలసిన బాధ్యత నుంచి ఆస్పత్రులు, వైద్య కళాశాలల యాజమాన్యాలు తప్పించుకోలేవు. మహిళా సిబ్బంది పనిచేసే చోట, మహిళా వార్డులపైనా నిరంతర నిఘా ఉంచడం అవసరం. ప్రైవేటు ఆస్పత్రులతో పోలిస్తే, భద్రతా ఏర్పాట్లు అంతంతమాత్రంగా ఉండే ప్రభుత్వాసుపత్రుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. కోల్‌కతా ఉదంతం నేపథ్యంలో ఇలాంటి సంఘటన ఇకపై మరొకటి చోటు చేసుకోకుండా కేంద్రప్రభుత్వం కఠినమైన చట్టాలకి రూపకల్పన చేసి శిక్షలు త్వరగా జరిగేలా చర్యలకు దిగాల్సిన అవసరం ఉంది. వైద్యులు సురక్షితంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని గుర్తించాలి. మరో వైపు కోల్‌కతా ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. అటు తెలుగు రాష్టాల్లోన్రూ నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్లు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన నేర చట్టాల్లో ఇందుకు అవకాశం ఉందా లేదా అన్నది విశ్లేషించాలి. కొత్త నేర చట్టాల్లో చెప్పుకోదగ్గ మార్పులు లేకపోలేదు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించి ఎన్నో చర్యల్ని చేపట్టారు. ఫోరెన్సిక్ సైన్స్‌కు ప్రాధాన్యత నిచ్చారు. అయితే. మహిళలపై జరిగిన నేరాలను పరిష్కరించడానికి జాతీయ స్థాయిలో ఏజెన్సీని ఏర్పాటు చేయాలని ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీవాసుదేవ్ అన్నారు. కోల్‌కతా అత్యాచారం-హత్య సంఘటన తర్వాత సద్గురు తన స్వరాన్ని పెంచారు. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని సద్గురు కోరారు. కోల్‌కతాలో ఒక వైద్యురాలిపై జరిగిన ఘోరమైన అత్యాచార ఘటన నేపథ్యంలో మహిళలపై నేరాలను పరిష్కరించడానికి అంకితమైన జాతీయ ఏజెన్సీని స్థాపించాలని సద్గురు పిలుపునిచ్చారు.ఇలాంటి సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని కఠినమైన శిక్షలకు ఇప్పుడే కేంద్రం ఉపక్రమించాలి.

## హరీష్ క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దాడి

### ప్రతిగా నల్లబ్యాడ్జీలతో బిఆర్ఎస్ నిరసనలు
### దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే హరీష్





**సిద్దిపేట,ఆగస్ట్17(అక్షరం న్యూస్)**

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. సిద్దిపేట పట్టణంలో నల్ల కండువాలు కప్పుకుని నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా క్యాంప్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో హరీశ్‌రావు రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ప్లెక్సీలను చించివేశారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలో పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. మరోవైపు హరీశ్ రావుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కాగా, ఇరుపక్షాల పోటాపోటీ ప్రదర్శణలతో సిద్దిపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేతలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ÷ర్ అయ్యారు. కాంగ్రెస్ గూండాలు తమ కార్యకర్తలపై దాడులకు తెగపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్థరాత్రి సిద్ధిపేటలో జరిగిన ఘటనపై స్పందించిన హరీష్ రావు.. కాంగ్రెస్ నేతల తీరును తీవ్రంగా ఖండించారు. సిద్ధిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్థరాత్రి కాంగ్రెస్ గూండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టారని హరీష్ రావు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం మరింత శోచనీయం అని విమర్శించారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే.. ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనం అని విమర్శించారు. ఈ ఘటనపై రాష్ట్ర డీజీపీ వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో అర్ధరాత్ర ప్లెక్సీ వార్ జరిగింది. అర్ధరాత్రి హైడ్రామా నడిచింది. మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిద్ధిపేటలో ప్లెక్సీలు వెలిశాయి. 'రూ. 2 లక్షల రుణమాఫీ అయింది. నీ రాజీనామా ఎటు పాయె.. అబద్దాల హరీశ్ రావు' అంటూ సిద్ధిపేట కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ పేరిట పట్టణంలో ప్లెక్సీ బ్యానర్లు వెలిశాయి. ఈ ప్లెక్సీలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ప్లెక్సీలను తొలగించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఫ్లెక్సీలను తొలగించాలని బీజేఆర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. దీంతో జేఆర్ చౌరస్తాలో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. మరోవైపు.. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆందోళనకు దిగాయి. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆందోళనలతో సిద్ధిపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులు సైతం భారీగా మోహరించారు.

# కాకరేపుతున్న తెలంగాణ రాజకీయం

### బిఆర్ఎస్‌పై కాంగ్రెస్, బిజెపిల దూకుడు
### పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా విమర్శలు





**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):**

తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పరస్పర విమర్శలు, ఎమ్మెల్యేలు పార్టీలు మారడం వంటివన్నీ ఇప్పుడు బిఆర్ఎస్ ఉనికిని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మరోవైపు పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవడానికి, శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం తర్వాత.. సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం, కొందరు ఎమ్మెల్యేలు సైతం హస్తం గూటికి చేరడంతో తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందంటూ ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడానికి సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ రెండు పార్టీలు కూడా బిఆర్ఎస్ లక్ష్యంగా రాజకీయాలు నడుపుతున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణలో కొంత బలహీనపడుతోంది. వాస్తవానికి బీఆర్ఎస్ బలహీనపడితే ఆ స్థానంలో తాము బలపడొచ్చని బీజేపీ లెక్కలు కడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ప్రచారం ద్వారా బీజేపీ అంటే ఇష్టంలేని బీఆర్ఎస్ నేతలను తమ గూటికి తెచ్చుకోవడం కోసమే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారా లేదా నిజంగానే విలీనానికి సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పెద్దల మధ్య చర్చలు జరిగాయా అనే విషయంలో మాత్రం క్లారిటీ రావడంలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. త్వరలోనే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని, కేసీఆర్‌కు ఏఐసీసీ పదవి, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, హరీష్‌కు మంత్రి పదవి, కవితకు ఎంపీ పదవి ఇస్తారన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ఖర్మ తమకు లేదన్నారు. కేవలం రేవంత్ వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చేందుకు మాత్రమే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే చర్చ జరుగుతోంది. ఓవైపు కాంగ్రెస్, మరోవైపు బీజేపీ.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్న నేపథ్యంలో గులాబీ బాస్ కెసిఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే 9మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం 26మందిని చేర్చుకుంటే బీఆర్ఎస్ శాసనసభ పక్షం కాంగ్రెస్‌లో విలీనమైనట్లవుతుంది. దీంతో మరో 17మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం సిద్ధం చేశారు. ఇదే సమయంలో బీజేపీలో చేరేందుకు కొందరు ఎమ్మెల్యేలు ఆసక్తి చూపిస్తున్నా.. రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేయాలని షరతులు పెట్టడంతో ఆచితూచి వ్యవహరిస్తున్నారని సమాచారం. ఎమ్మెల్యే చేరికల అంశం ఓవైపు కొనసాగుతుండగానే బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. రేవంత్ రెడ్డి పక్కా సమాచారంతోనే ఈ వ్యాఖ్యలు చేశారా.. లేదంటే వ్యూహంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారా అనేది తెలియాల్సి ఉంది. ఓవైపు బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన కొద్దిసేపటికే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరో బాంబు పేల్చారు. బండి సంజయ్ రేవంత్‌రెడ్డికి కౌంటర్ ఇచ్చేందుకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. రేవంత్, సంజయ్ పోటాపోటీగా స్టేట్‌మెంట్లపై బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. తాము ఏ పార్టీలో విలీనం కాబోమని.. ఒంటరిగానే బీఆర్ఎస్ ముందుకెళ్తోందని కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందంటూనే.. కేసీఆర్‌కు గవర్నర్ అవుతారని, హరీశ్‌రావును అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఎన్నుకుని.. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి ఇస్తారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కవితకు బెయిల్ రావడంతో పాటు ఆమెను రాజ్యసభకు పంపిస్తారని రేవంత్ రెడ్డి చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందా అనే విషయంలోనే అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

# డాక్టర్ హత్యాచార కేసులో మమతా బెనర్జీ విఫలం

### తక్షణమే సిఎం పదవికి రాజీనామా చేయాలి
### నిర్భయ తల్లి ఆశాదేవి డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్17 కోల్‌కతా ట్రైనీ డాక్టర్ పాశవిక అత్యాచారం, హత్య కేసుపై 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ కేసు బాధితురాలు 'నిర్భయ' తల్లి ఆశా దేవి ఘాటుగా స్పందించారు. కేసును సమర్థవంతంగా పరిష్కరించడం, చర్యలు తీసుకోవడంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విఫలమయ్యారని, ఆమె తక్షణం సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎంకు ఉన్న అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవడానికి బదులుగా నిరసనల పేరుతో ప్రజల దృష్టి మరలిచేందుకు మమత ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ వైద్యురాలు ఆగస్టు 9న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. హత్యకు ముందు అత్యాచారానికి గురైనట్టు పోస్ట్‌మార్టం నివేదిక వెల్లడించింది. ఈ ఘటనపై మెడికల్ కాలేజీ విద్యార్థినులు, డాక్టర్లతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. బాధితురాలికి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. మమతా బెనర్జీ స్వయంగా మహిళ అయి ఉండి, అందునా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తక్షణ కఠిన చర్యలు తీసుకుని ఉండాల్సిందని, దీనికి బదులుగా నిరసనల పేరుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆశాదేవి విమర్శించారు. పరిస్థితిని హ్యాండిల్ చేయడంలో విఫలమైన మమతా బెనర్జీ రాజీనామా చేయాలన్నారు. రేపిస్టులపై కోర్టులు తక్షణ చర్యలు తీసుకునేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా కదలకుంటే దేశంలోని ఏదో ఒక చోట ప్రతిరోజూ ఇలాంటి ఘటనలే పునరావృతమవుతాయని అన్నారు. కోల్‌కతా మెడికల్ కాలేజీలో మహిళకు రక్షణ లేకపోవడం, వారిపై అత్యంత పాశవికంగా దాడులు జరుగుతుండటం చూస్తే దేశంలోని మహిళలకు ఎలాంటి భద్రత ఉందో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటన జరిగిన మరుసటి రోజే ఈ నేరంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని బెంగాల్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. అనంతరం పోలీసు విచారణలో లోపాలని కోల్‌కతా హైకోర్టు తప్పుపడుతూ కేసును సీబీఐకి అప్పగించింది.

# రుణం తీరలే...బతుకు మారలే

### ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని కేటీఆర్ పదే పదే విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. తాజాగా ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. రుణం తీరలే, రైతు బతుకు మారలే.. ! స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) లెక్క రూ. 49,500 కోట్లు. కేబినెట్ భేటీలో చెప్పింది రూ. 31 వేల కోట్లు బ్జడెట్లో కేటాయించింది. రూ. 26 వేల కోట్లు 3 విడతల వారీగా కలిపి ఇచ్చింది రూ. 17933 కోట్లు. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే దాడులు .. నిలదీస్తే బెదిరింపులు. అయినా తగ్గేదే లేదు.. నిగ్గదీసి అడుగుతాం.. నిజాలే చెపుతాం. కాంగ్రెస్ డొల్ల మాటల గుట్టు విప్పుతూనే ఉంటాం' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# కాంగ్రెస్‌వన్నీ డైవర్ట్ పాలిటిక్స్

### కెటిఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం
### అత్యాచారాలపై మహిళామంత్రుల స్పందన ఏదీ
### ఘాటుగా స్పందించిన బిఆర్ఎస్ మహిళా నేతలు

**హైదరాబాద్,ఆగస్ట్17(అక్షరం న్యూస్):**

అటెన్షన్ డైవర్ట్ పాలిటిక్స్ నడుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ మహిళా నేతలు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరిష్ రావులు టార్గెట్‌గా కాంగ్రెస్ చేస్తున్న కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవిలు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. తొలుత సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పొరపాటున మాట్లాడానని హుందాగా మహిళలకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. కేటీఆర్ సంస్కారం గురించి కేసీఆర్‌పై మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని.. కేసీఆర్ నేర్పించిన సంస్కారం ఏంటో కేటీఆర్ చెప్పిన క్షమాపణతో అర్థం అవుతోందని సబిత కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలపై మహిళా మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారామె. షాద్‌నగర్ ఘటనపై మహిళా కమీషన్ ఎందుకు స్పందించడం లేదని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీలో తమపై ముఖ్యమంత్రి చేసిన కామెంట్స్‌పై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. పొరపాటున మాట్లాడానని ముఖ్యమంత్రి కనీసం మాటనైనా చెప్పకుండా రాక్షసానందం పొందారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సంస్కారవంతులు ఎవరో.. సంస్కారం హీనులు ఎవరో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. సీతక్క మీద సోషల్ మీడియా ట్రోల్స్‌పై స్పందించిన సీఎం.. తమపై చేసిన కామెంట్స్‌పై ఎందుకు స్పందించలేదని సబిత ప్రశ్నించారు. కేటీఆర్‌పై మాటల దాడి.. హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామన్నారు సునీతా లక్ష్మారెడ్డి. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇద్దరూ నిలదీసినందుకే వారిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. మహిళల విషయంలో కేటీఆర్ మాట దొర్లడంతో సారీ కూడా చెప్పారన్నారు. రాజకీయ లబ్ది కోసం మహిళా మంత్రులు,





కాంగ్రెస్ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డితో సీతక్కకు సారీ చెప్పించామని గుర్తు చేశారు. కానీ, అదే అసెంబ్లలో తమను అవమానించిన సీఎం కనీసం క్షమాపణ చెప్పలేదని విమర్శించారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. హరీష్ సవాల్‌తోనే రైతులకు రుణమాఫీ చేశారన్నారు. పూర్తి రుణమాఫీ చేయకుండానే చేశామని చెబుతున్నారని దుయ్యబట్టారు. మహిళా కమిషన్ సుమోటోగా తీసుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. మహిళా భద్రత, షీ టీమ్స్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ముందుగా మహిళల రక్షణపై శ్రద్ధ పెట్టండని ప్రభుత్వాని హితవు చెప్పారు సునితీ లక్ష్మారెడ్డి.కాంగ్రెస్ నేతలు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ వాణి దేవి విమర్శించారు. మహిళ విషయంలో కేటీఆర్ పొరపాటుగా కామెంట్స్ చేశారని.. ఆ వెంటనే క్షమాపణలు కూడా చెప్పారని గుర్తు చేశారు. ఏ మన్గి÷నా తప్పులు చేస్తారని.. దొర్లిన తప్పులకు హుందాగా కేటీఆర్ క్షమాపణలు చెప్పారన్నారు. చిన్న విషయాలను పెద్దగా చేయొద్దని కాంగ్రెస్ నేతలకు వాణి దేవి హితవు చెప్పారు. హరీష్ రావు ఇంటిమీద దాడి చేయడం ఏంటి? అని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. చిల్లర రాజకీయాలు మాని.. విద్యారంగ సమస్యలు పట్టించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ...

**పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశాలు..**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ- 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ -2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ, ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి 1, 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని, అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు.






వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం కార్యాచరణ చేసి, ఓటరు జాబితా సవరణ పూర్తి చేస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/వైరా ఆర్వో, నేలకొండపల్లి తహసీల్దార్/ఇఆర్వో ఖాళీల విషయమై సిఇఓ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలాల వారిగా దరఖాస్తులను సోమవారం సాయంత్రం లోగా ఆన్లైన్ లో బిఎల్ఓ క్షేత్ర పరిశీలనకు పుష్ చేయాలన్నారు. రోజువారి దరఖాస్తుల పరిష్కార ప్రగతిని సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండించిన...ద

## వైరా మునిసిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు

**10ఏండ్లు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని బ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్....ప్రజలు అన్ని గమనిస్తున్నారు....**

**దిక్కుమాలిన రాజకీయాలు పక్కన పెట్టి ఇచ్చిన హామీలు అమలు చెయ్యండి....**

**ఖమ్మం/వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్)**

నిన్న రాత్రి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని వైరా మునిసిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల కాంగ్రెస్ పార్టీ వారు ఎన్నికల సమయంలో చెప్పిన మాయ మాటలను నమ్మి గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వారిపై మరీ ముఖ్యంగా ఒక శాసనసభ్యుడి క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ నాడు ఇలాంటి సంప్రదాయం కనపడలేదని. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పద్ధతులను అలవాటు చేస్తున్నారని. ఇలాంటి దిక్కుమాలిన రాజకీయాలతో యావత్ దేశానికి ఏం సందేశం ఇస్తున్నారని. తెలంగాణ అంటే ఇతర రాష్ట్రాలకు ఉన్న గౌరవాన్ని పోగొడుతున్నారని అన్నారు.

## కొత్వాలను" అభినందించిన సొసైటీ పాలకవర్గం



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.17/ అక్షరం న్యూస్**

78 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 2023 - 24 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొత్వాల శ్రీనివాసరావు కు రాష్ట్ర వ్యవసాయ శాఖా, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీద ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ కొత్వాలను అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కోఆపరేటివ్ సొసైటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ను గుర్తించి, ప్రశంసా పత్రం ఇవ్వడాన్ని హర్షిస్తూ సొసైటీ పాలకవర్గం, డిసిసిబి అధికారులు కొత్వాలను అభినందించారు. శనివారం సొసైటీ కార్యాలయంలో జరిపిన కార్యక్రమంలో శాలువా, బొకేలతో కొత్వాలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ స్వప్న, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సూపర్ వైజర్ వి. సురేష్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, సీఈఓ జి. లక్ష్మీనారాయణ, డిసిసిబి ఎఫ్.ఎల్.సి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణ చట్టాలు అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేదు

**కలకత్తా వైద్య విద్యార్థులపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు -ఐ.ఎం.ఏ నిరసన కార్యక్రమానికి సంఘీభావాన్ని, మద్దతు తెలిపిన సిపిఎం**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**

కలకత్తా వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన దారుణ హత్యకు నిరసనగా భద్రాచలం ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్స్ చేపట్టిన నిరసన దీక్షకు సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు ఉన్నా వాటిని అమలుపరిచే దానిలో పాలకులకు చిత్తశుద్ధి కరువైందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బెంగాల్ రాష్ట్రంలోని తృణమూల్ ప్రభుత్వాలు బాధ్యత వహించాలని తక్షణమే ఈ ఈ ఘటనకు పాల్పడిన ముద్దాయిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరీకంటి నాగరాజు, కుంజ శ్రీను మరియు ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి,ఎర్రంశెట్టి పూర్ణ,జి రాధ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ సుజాతనగర్ మండల అధ్యక్షుడుగా తడికమళ్ళ దిలీప్ నియామకం

**నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు**

**భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్ /ఆగస్టు.17/ అక్షరం న్యూస్**



సుజాతనగర్ మండల అధ్యక్షుడుగా సీతంపేట గ్రామానికి చెందిన తడికమళ్ళ దిలీప్ ను నియమిస్తూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లిఖార్జున రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా దిలీప్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పూర్తిస్థాయి బూత్ కమిటీల నియామకం చేస్తానని ,అదేవిదంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని పంచాయితీలలో బీఎస్పీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలైన విద్యా,వైద్యం అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు 24గంటలు అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, జిల్లా అధ్యక్షులు గంధం మల్లిఖార్జున రావు లకు ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షుడిగా నియమితులైన ఆయనను గుండేటి ఆదినారాయణ, కాకటి బాబు, నాగుల రవికుమార్, విష్ణు తదితరులు అభినందనలు తెలిపారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**

శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని శనివారం పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు ఎమ్మెల్యే ను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బోస్‌కు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం ..



**ఖమ్మం /తల్లాడ ఆగస్ట్ 17 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలోని బొమ్మ కళాశాల నందు నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం గురుకుల పాఠశాల/కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ బోస్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ బోస్ కు కమిటీ సభ్యులు ట్రెజరర్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి, సుధాకర్ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సత్య ప్రసాద్ రాజు ,వైస్ ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి మరియు లెక్చరర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు17 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన దండవెని నాగరాణి గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 30 వేల చెక్కు ను గ్రామ శాఖ అధ్యక్షుడు అంజాగౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారుఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి విద్యా వైద్యం చాలా ముఖ్యమైనవని తెలిపారు. అనారోగ్య%శీ% బారినపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా వెనుకబడిన పేదవారికి అండగా నిలబడడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సహాయ నిధి నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు చెక్కులు మంజూరు చేస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని మరుగున పడేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలను రెండు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిందని ఆరోగ్యశ్రీలో ఇదివరకు లేని 160 కి పైగా కొత్త రోగాలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సేవలను అందించాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈచెక్కు మంజూరుకి కృషిచేసిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఓకేషనల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే


**డాన్స్‌తో ఉర్రూతలూగించిన చిన్నారుల**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**

భద్రాచలం కేంద్రంగా సిద్ధార్థ విద్యా సంస్థలు ఇప్పటికే ఎంతో మంది విద్యార్థులను మంచి భవిష్యత్తు తీర్చి దిద్దిన ఘనత కేవలం సిద్దార్దకే చెందుతుంది. శనివారం కళాశాలలో నూతనంగా వొచ్చే విద్యార్థులకు కళాశాల అవగాహనతో అందరి విద్యార్థులు కలిసిమెలిసి ఉండేలాగునా ఆనవాయితీ తో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... మీ మంచి భవిష్యత్తు ఇప్పటి నుండే మీ బంగారు భవిష్యత్తు కి సిద్ధార్థ మంచి వేదిక కావాలని చేదు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్ట పడి చదివి మీ గ్రామానికి, మీ తలిదండ్రులకు మీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ...మీ భవిష్యత్తు మా విద్యాసంస్థలు లు నుండి మొదలై ఎంతో మందికి ఉన్నత స్థానాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పి హెచ్ డబ్ల్యు, ఎమ్ ఎల్ టి, పారా మెడికల్ అన్నీ బ్రాంచెస్ విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు. ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం కలిసి ఫ్రెషర్స్ దేను ఘనంగా నిర్వహించారు.

## మతం రామకృష్ణని పరామర్శించిన సాధు రమేష్ రెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)**

కొనిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో కమతం రామకృష్ణ తండ్రి కమతం నరసింహారావు టిడిపి సీనియర్ నాయకులు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అండగా ఉంటామని హామీనిచ్చిన సాధు రమేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబిసి జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నాయకులు పోలూరి రమేష్, మువ్వ శ్రీనివాస్, మల్లికార్జున రావు, పొన్నం నరేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



**జైగౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షు డు: రంగోల్ల మురళి గౌడ్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

ఊరూరా పాపన్న గౌడ్ జ యంతిని ఘనంగా నిర్వహించాలని జై గౌ డ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ పిలుపునిచ్చారుతెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు18న రాష్ట్ర పండగగా పాపన్న గౌడ్ జయంతిని అధికా రికంగా నిర్వహించడం జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూడి రామారావు గౌడ్ ఘనతనే అని అన్నారు. జిల్లాలలోని అన్ని గ్రామాల్లో బహుజన పోరాటయోధు డు విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించి గౌడ ఐక్యత చాటాలన్నారు . భావి తరాలకి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పాఠ్య పుస్తకాలలో ముద్రించి పాపన్నని ఆదర్శం గా తీసుకొని బహుజనులు ముందుకు సాగాలని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.




**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా)ఆగస్టు 17 అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను కాంగ్రెస్ నాయకులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నిరుపేదల కోసం స్వయంగా తానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కలిసి పెద్దపల్లి నియోజకవర్గానికి సంబందించిన అరవై లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లు పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500/- బోనస్ చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుతల వారీగా నెరవేరుస్తుందని తెలిపారు.అనంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ప్రతి వారం కాంప్లెక్స్ లోని 3 పాఠశాలలను తనిఖీ చేయాలి**

**పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-17 అక్షరం న్యూస్**



ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై అంతర్గాం , పాలకుర్తి, రామగుండం మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ద వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలోని తహసిల్దార్ లతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన..




**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : కలకత్తాలో ఓ వైద్య విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి , ఆపై దారుణ హత్యకు నిరసనగా పెవిలియన్ గ్రౌండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబులెన్స్ సహా భారీ ర్యాలీ నిర్వహించారు . ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ పి సేవలు నిలిపివేసి నిరసన చేపట్టారు . ఆసుపత్రిలోనే మహిళలకు రక్షణ లేకపోతే ఇంకెక్కడ రక్షణ ఉంటుందని అన్నారు.వెంటనే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కంభంపటి నారాయణ రావు , జనరల్ సెక్రటరీ డాక్టర్ కాసుకుర్తి జగదీశ్ బాబు , ట్రెజరర్ డాక్టర్ గుబ్బల స్వప్న మరియు ఐఎంఏ మెంబర్స్ , జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## అత్యాచార నిందితులను నడిరోడ్డుపై ఉరి తీయాలి

**మహిళా చట్టాలు కాగితాలకే పరిమితం**

**మౌనితకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి:ఫహీమ్ దాదా**




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.17/ అక్షరం న్యూస్ :**

కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించు కునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందలాది విద్యార్థులతో కొవ్వొత్తుల భారీ ప్రదర్శన నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద మౌనిత ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారాన్ని నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు.వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళలపై దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ మజ్జిగ, రణధీర్, సృజన్,వసీం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)**

జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి కె.శరత్ ని పోలీసు కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ న్యాయమూర్తి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# మౌమిత పై జరిగిన పైశాచిక దాడిని ఖండించండి

**కామాంధులను కఠినంగా శిక్షించాలి...ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ,..ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన...**




**ఖమ్మం/వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్)**

కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆగస్టు 8న నైట్ డ్యూటీలో ఉన్న జూనియర్ రెసిడెంట్ డాక్టర్ మౌమితను అత్యాచారం చేసి అతి దారుణంగా ప్రాణాలు తీసిన కామాంధులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ, వైరా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చా మణి, గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థిని మౌమిత పై జరిగిన పైశాచిక దాడిని ఖండించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మధు జూనియర్ కళాశాల నుంచి రింగ్ రోడ్డు సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌమిత పోస్టుమార్టం నివేదిక మహిళాలోకాన్ని భయాందోళనకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి శరీరంలో ఉన్న 150 మిల్లీ గ్రాముల వీర్యం, ఆమె శరీరంపై ఉన్న అనేక బలమైన గాయాలు, చెవులు, పెదవులు, మెడపై ఉన్న పంటితో కొరికిన గుర్తులు ఆమెపై జరిగిన అత్యంత క్రూరమైన, హింసాత్మక దాడికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని అన్నారు. సామూహిక అత్యాచారం జరిగినట్టు పోస్టుమార్టం నివేదిక పలు ఆధారాలు బయట పెట్టినా నేరస్థులను అరెస్టు చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళా చట్టాలను సక్రమంగా అమలు జరిపి మహిళల భద్రతకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాల్లు భూక్యా విజయ, కోటేరు మాధవి, కోదుమూరు పద్మ, రంగు శ్రీలత, గుండ్ల కళ్యాణి, గుత్తికొండ శ్రీదేవి, మాజేటి సంధ్య, వాణి, నక్క రాంబాబు, తెల్లూరి వెంకటేశ్వర్లు, మధు కళాశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే కొత్త రికార్డు తెలంగాణ రైతుల రుణ మాఫీ...!

**రుణమాఫీ పైన బీఆర్ఎస్ పార్టీది అక్కసు మాత్రమే.**

**రైతులను కావాలనే హరీష్ రావు ,కేటీఆర్ రెచ్చగొడుతున్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 17 (అక్షరం న్యూస్):**

రుణమాఫీ పైన బీఆర్ఎస్ పార్టీది అక్కసు మాత్రమే అని,రైతులను కావాలనే హరీష్ రావు ,కేటీఆర్ రెచ్చగొడుతున్నారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసారు..తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని,ఆగస్ట్ 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకు నెల రోజుల ముందే ఈ పథకాన్ని అమలు చేసి చూపించారని అన్నారు..ప్రభుత్వం 32.50 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసేందుకు రూ.31 వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిధులు కేటాయించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పిందని,జులై 15వ తేదీన రుణమాఫీ జీవో జారీ చేసిన ప్రభుత్వం.. మూడు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం మొదలు పెట్టిందన్నారు..జులై 18వ తేదీన మొదటి విడతగా లక్ష రూపాయల స్లాబ్ వరకు రుణమున్న 11,50,193 మంది రైతు కుటుంబాలన్నింటికీ ఏకకాలంలో రూ.6098.93 కోట్ల రుణమాఫీ చేసిందని,జులై 30వ తేదీన అసెంబ్లీ వేదికగా రెండో విడత 6,40,823 మంది రైతులకు రూ.6190.01 కోట్ల రుణమాఫీ కార్యక్రమం అమలు చేసి ఒక లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రుణమున్న రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసిందన్నారు..ఆగస్ట్ 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి రాష్ట్రంలోని రైతులకు అసలైన స్వరాజ్యం వచ్చిందని.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్లు ప్రకటించారని అన్నారు.. రాష్ట్రంలోని మూడో విడత కింద 4,46,832 మంది రైతులకు రూ.5644.24 కోట్లరుణమాఫీ కార్యక్రమం అమలు చేసి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ అవుతాన్నాయిని, ఆ రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారని, దీంతో రుణమాఫీలో కీలక ఘట్టం ముగియనుందన్నారు..కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు..సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని రైతులను రోడ్లపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని,పదేళ్లలో కేసీఆర్ చేయలేని పని నెల రోజుల్లో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసారని అన్నారు..ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వమే స్వయంగా చర్యలు తీసుకుంటోందని,గతంలో బీఆర్ఎస్ లాగా రైతులకు మేం రుణమాఫీ ఎగ్గొట్టలేదని అన్నారు.రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులకు 8500 కోట్లు ఎగ్గొట్టిన బతుకులు మీవని,లక్ష రూపాయల రుణమాఫీ ఐదేళ్ల పాటు చేసిన చరిత్ర కూడా మీదన్నారు....సాక్షాత్తు రైతులకు సంకెళ్లు వేసి నడిపించిన నీచ చరిత్ర కేసీఆర్ దన్నారు..ఒక్క రైతు బంధు ఇచ్చి అన్నదాతలను పదేళ్ల పాటు ఎండబెట్టారని,రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీ లను ఎత్తి వేసి రైతులను నాశనం చేశారని దుయ్యబట్టారు..దళిత,పేద రైతుల, అసైన్డ్ భూములను లాక్కున్నారని,బడా బాబులకు రైతు బంధు పేరుతో 24 వేల కోట్లు దోచిపెట్టి,రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీ ఏ మాత్రం లేదన్నారు... అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో రైతులు కేసీఆర్ కుటుంబాన్ని ఛీ కొట్టారనిరుణమాఫీ పైన అసత్యాలు ప్రచారం చేస్తే అన్నదాతల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.. రుణమాఫీ పైన కేటీఆర్, హరీష్ రావు తో పాటు బీఆర్ఎస్ నేతలు విషం చిమ్ముతున్నారని,రైతులకు రుణమాఫీ కావడం వారికి ఇష్టం లేదన్నారు.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు అవుతుంటే కేటీఆర్ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నాడని,మా ముఖ్యమంత్రి కదిలినా మెదిలినా బీఆర్ఎస్ గజగజ వణికిపోతోందన్నారు..ఎప్పుడైనా రైతులకు అండగా నిలబడింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని,భవిష్యత్తు లో కూడా రైతులకు వెన్నుదన్నుగా మా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉంటుందన్నారు.ఉచిత విద్యుత్తు ను ఇస్తున్నాం.. కావాల్సిన సబ్సిడీలను కొనసాగిస్తున్నామని,కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని... రైతు కూలీలకు సాయం చేస్తామన్నారు.. రైతుకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకొని తీరుతాం అని, రైతు పేరు చెప్తే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుకు వచ్చేలా అన్నదాతకు అండగా ఉంటామన్నారు...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య సిబ్బంది

**జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 17:**



కలకత్తాలోని ఆర్ జీకర్ మెడికల్ కాలేజిలో డ్యూటీ డాక్టర్ మౌమితపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్ అన్నారు. హం తకులను కఠినంగా శిక్షించడంతో పాటు వైద్య సిబ్బందిపై ఎలాంటి దాడులు జరుగకుండ కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త వైద్య ఆరోగ్య సిబ్బంది సంఘాల పిలుపు మేరకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందువైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది యశోద, కల్పన, ధనల క్ష్మి, సునీత, సంగీత, విష్ణువర్ధన్ రెడ్డి. పాండరి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయండి

**విద్యార్థుల సంఖ్యకు తగ్గ బోధన, బోధనేతర సిబ్బంది లేక అనేక ఇబ్బందులు: కోట శివశంకర్**

**తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో సింగరేణి డైరెక్టర్ కు వినతి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.17/ అక్షరం న్యూస్**

సింగరేణి విద్యా వ్యవస్థలో విద్యార్థుల సంఖ్యకు తగ్గ బోధన, బోధనేతర సిబ్బంది లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కోట శివశంకర్ పేర్కొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి హెడ్ ఆఫీస్ లో శుక్రవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను కలిసి సింగరేణి విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలపై వివరణాత్మకంగా 15 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని చైర్మన్ కు అందించారు. ఈసందర్భంగా కోట శివశంకర్ మాట్లాడుతూ సింగరేణి విద్యా వ్యవస్థలను మొత్తం ప్రక్షాళన చేయాలని, సింగరేణి ఎంతో ప్రతిష్టాత్మకంగా సెంట్రల్ సిలబస్ తీసుకురావాలని చైర్మన్ దృఢ నిశ్చయంతో ఉన్నారని, కానీ విద్యాసంస్థల్లో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, అనేకమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు సరైన టీచర్లు లేక విద్యార్థుల సంఖ్యకు తగ్గ బోధన బోధనేతర సిబ్బంది లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సింగరేణి వ్యాప్తంగా అనేక టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న నోటిఫికేషన్లు వేసి పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలైనా ఇప్పటికీ అనేకచోట్ల సరియైన రిక్రూట్మెంట్ జరగలేదని, జరిగిన రిక్రూట్మెంట్ కూడా మొత్తం తప్పుల తడాఖాతో అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ,ఈ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేయాలని కోటా శివశంకర్ డిమాండ్ చేశారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 17/అక్షరం న్యూస్:**

కోల్ కతాలో వైద్యురాలిని అమానుషంగా మానభంగం చేసి హత్య చే సిన ఘటనకు నిరసనగా హత్య చేసిన నేర స్తులను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు నిరసన వ్యక్తం చేశారు శనివారం దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎస్ ఆ ర్ డిఏ జేయుడీఏ సంఘాల సమ్మెకు మద్ద తుగా వారు నల్ల బ్యాడ్జీలను ధరించి విధు లకు హాజరయ్యారు ప్రభుత్వఆసుపత్రిలో 10 గంటల నుండి 11 గంటల వరకు ఓపి సేవలను బహిష్కరించారు ప్రభుత్వ ఆసు పత్రికి వచ్చే బీద రోగులను దృష్టిలో పెట్టు కొని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకూడద నే ఉద్దేశంతో కేవలం ఒక గంట మాత్రమే ఓ పి సేవలు నిలిపివేశారు ఈ సందర్భంగా ప్ర భుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ మాట్లాడుతూ బాధిత వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాం డ్ చేశారు జూనియర్ డాక్టర్లకురక్షణ కల్పిం చి మెడికల్ కాలేజీల్లో ఆసుపత్రులలోమౌలి క వసతుల కల్పనతో పాటు వైద్యులకు సె క్యూరిటీ మెరుగుపరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు సిస్టర్లు స్టా ఫ్ పారామెడికల్ సిబ్బంది సానిటరీ సెక్యూ రిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు అందించండి

**రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ.**

**మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్.పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్.**



నాగర్ కర్నూల్ ఆగష్టు17(అక్షరం న్యూస్)

పోడు వ్యవసాయం చేసే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖాల మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క లు అధికారులను ఆదేశించారు.పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి శనివారం మంత్రి కొండా సురేఖ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. .ఆయా జిల్లాలలో ఇప్పటివరకు పోడు భూముల పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంతమందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు, ఇంకను ఎన్ని అర్జీలు పెండింగ్ లో ఉన్నాయి, అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా తదితర వివరాలను ఒక్కో జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రంలో పోడు భూములపట్టాల పంపిణీ జరిగినప్పటికీ, ఇంకనూ పలుచోట్ల గిరిజనుల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోడు భూముల, పట్టాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ణీత గడువులోపు పంపించాలని సూచించారు. పోడు భూములపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పోడు భూములకు సంబంధించి భవిష్యత్తులో మళ్ళీ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే, ఎక్కడ కూడా అటవీ భూముల ఆక్రమణ, చెట్ల నరికివేత జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. అడవుల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి అటవీ, సరిహద్దు ప్రాంతాల ప్రజలందరిలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ , ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలో పోడు భూముల్లో సుదీర్ఘ కాలం పాటు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకొని చర్యలు తీసుకుంటామని.మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, లకు ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**దేశంలో మహిళలకు ఆడ పిల్లలకు రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం విఫలం.**




నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ ఆగష్టు 17(అక్షరం న్యూస్)

మహిళలపై ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను కండిస్తూ.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్ నుంచి బస్టాండ్ వరకు ఏఐఎస్ ఎఫ్ ఏఐవైఎఫ్ అద్వర్యంలో ర్యాలీ అనంతరం ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశామోని ఆంజనేయులు మాట్లాడుతూ.కోల్ కత్త లో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడి హత్యచేసిన నిందుతులనుఇతర దేశాలు మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే అఘాయిత్యానికి పాల్పడితే ఆ దేశంలో నిందితులను ఏ విధంగా శిక్షిస్తారో అదే విధంగా మనదేశంలో కూడా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కల్పన శిరీష మధు శేఖర్ హై స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పది మల వీరభద్ర రావు పెద్దకర్మకు హాజరై నివాళులర్పించిన...టీపీసీసీకార్యదర్శి కట్ల రంగారావు

ఖమ్మం/ వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు చెందిన పది మల వీరభద్రరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరభద్ర రావు పెద్దకర్మ కర్మకు టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్రు. నాగరాజు, మూల దుర్గాప్రసాద్,బిఖ్య, తదితరులు పాల్గొన్నారు. కొల్లి.వెంకయ్యకు నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల.రంగారావు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం పదో వార్డు నందు గుండెపోటుతో మృతి చెందిన కొల్లి వెంకయ్య మృతదేహాన్ని టిపి సీసీ కార్యదర్శి కట్ల. రంగారావు సందర్శించి నివాళు లర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు ఉన్నారు..

## న్యాయం కోసం నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ- ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూధన్..




ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లోని నిజాంపేట్ లో గల శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వద్ద యాజమాన్యం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇటీవల కోల్‌కత్తా లోని ఆర్ జి మెడికల్ కళాశాల మరియు హాస్పిటల్ నందు మహిళా డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన విషాద ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ మరియు ఇతర నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పౌరులందరికీ భద్రత కల్పించాలని వారు కోరారు.

## ట్విట్టర్లో సారీ చెప్పడం కాదు.. బహిరంగంగా "బేషరతుగా" క్షమాపణ చెప్పాలి

**-లేకుంటే సిరిసిల్లలో కేటీఆర్ ను అడుగుపెట్టనీయం**

**-సిరిసిల్ల టౌన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వెల్మల స్వరూప**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 17 (అక్షరం న్యూస్): మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన కేటీఆర్ ట్విట్టర్లో సారీ చెప్పడం కాదని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు వెల్మల స్వరూప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం స్వరూప మాట్లాడుతూ మహిళలు బ్రేక్ డ్యాన్సులు డిస్కో డ్యాన్సులు రికార్డింగ్ డ్యాన్సులు అంటూ అనుచిత వాక్యాలు చేసిన కేటీఆర్ బేషరతుగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనియెడల సిరిసిల్ల బ్రిడ్జి సిరిసిల్లలో అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వేల్మల స్వరూప తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మడుపు శ్రీదేవి, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బైరగోని రాము, సూర దేవరాజ్, బొప్ప దేవయ్య, వైద్య శివప్రసాద్, అన్నదాస్ భాను, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,మాదక ద్రవ్యాల రహిత తెలంగాణ కోసం ఐక్యం అవుదాం...

**ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పిలుపు.**
**తల్లితండ్రులు పిల్లలను డ్రగ్స్ కి అలవాటు కాకుండా జాగ్రతలు తీసుకోవాలి...**
**ప్రొవిబిషన్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ వెల్లడి.**
**డ్రగ్ డి ఎడిక్షన్ సెంటర్స్ విస్తృతంగా ఏర్పాటు చేయాలి, డ్రగ్స్ కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం..**
**యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్.**
**ప్రాణాలకు ప్రమాధకరంగా మారిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలను వాడకండి..**
**ప్రముఖ వైద్యులు సైకాలగిస్ట్ యం.సతీష్ బాబు,సి.భారవి,ఫిజియోథెరపీస్ట్ కే.అనిల్.**
**జిల్లాలో డ్రగ్ డి ఎడిక్షన్ సెంటర్ నీ ఏర్పాటు చేయాలి.-రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న. నాగేశ్వరరావు డిమాండ్..**
**డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఆయుధం.యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి అభినందనీయం.**
**ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు,ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ పిలుపు.**
**ఘనంగా,విజయవంతంగా జరిగిన యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సు.**
**సహకరించిన వారందరికీ ధన్యవాదాలు...**
**యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శులు షేక్.బషీరుద్దీన్,తుడుం.ప్రవీణ్.**




ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)

భక్తరామాదాసు కళాక్షేత్రం,:(డ్రగ్స్,మాదక ద్రవ్యాల రహిత తెలంగాణ కోసం అందరు ఐక్యం అవుదామని ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. తల్లితండ్రులు పిల్లలను డ్రగ్స్ కి అలవాటు కాకుండా జాగ్రతలు తీసుకోవాలనీ ప్రొవిబిషన్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ వెల్లడించారు.డ్రగ్ డి ఎడిక్షన్ సెంటర్స్ విస్తృతంగా ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ లు మాట్లాడుతూ డ్రగ్స్ కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు. ప్రాణాలకు ప్రమాధకరంగా మారిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలను వాడకండనీ ప్రముఖ వైద్యులు సైకాలజిస్ట్ యం.సతీష్ బాబు, సి.భారవి, ఫిజియోథెరపీస్ట్ కే.అనిల్ అన్నారు.డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఆయుధం అన్ని యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి అభినందనీయం అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు,ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా సదస్సు జిల్లా కార్యదర్శులు షేక్.బసీరుద్దీన్,తుడుం.ప్రవీణ్. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఘనంగా, విజయవంతంగా జరిగిన యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరియస్ గా తీసుకోవడం అభినందనీయం అన్ని ప్రజలంతా ఐక్యంగా మాదక ద్రవ్యాలను తరిమికొట్టి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దాం అన్ని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ప్రొవిబిషన్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ మాఫీయా ప్రధానంగా విద్యార్థులను,యువకులను టార్గెట్ చేస్తూ చాక్లెట్స్ లో పెట్టీ వ్యాపారం చేస్తున్నారని, తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా డ్రగ్స్ కి బానిస అయితే మాకు సంప్రదించాలని కౌన్సిలింగ్ చేస్తామని వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో యంటి డ్రగ్ కమిటీలను వేయాలని,డ్రగ్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా రాజకీయాలకు,సంఘాలకు వ్యక్తులకు పోరాడాలని,అందుకు విద్యాసంస్థలు అధికారులు,ప్రభుత్వం సహకరించాలని వారు తెలిపారు.ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు,ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ రామ్ చందర్ రావు, శేషిదర్ రెడ్డి,మతిన్,భాస్కర్,అశోక్ రెడ్డి, యోగి లు మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఆయుధం అన్ని ,యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి అభినందనీయం అన్ని ఇలాంటి కార్యక్రమాలకు ప్రైవేట్ విద్యాసంస్థలు నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు.యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శులు షేక్.బసీరుద్దీన్,తుడుం.ప్రవీణ్. లు మాట్లాడుతూ.. భవిష్యత్ లో డ్రగ్స్, మధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహిఇస్తామని,జిల్లా సదస్సుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్, యం.ప్రభాకర్, ఆయా సంఘాల జిల్లా నాయకులు చింతల.రమేష్,సంగీత,సత్య,సుజాత,శీలం.వీరబాబు,సత్తెనపల్లి.నరేష్, కొంగర. నవీన్, ముత్తరావు, ఉపేందర్ నాయక్,కూరపాటి.శ్రీను,సాయి,ప్రేమ్ కుమార్, వెంకటేష్, వరుణ్, తాటి. వెంకటేశ్వర్లు, మురళి, పాషా, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ

**మూడు విడతల్లో 57,983 మంది రైతులకు రూ.415 కోట్ల ,84లక్షల రూపాయలు రుణమాఫీ**

**రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా పరిష్కారానికి చర్యలు జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.17/ అక్షరం న్యూస్



రైతు రుణమాఫీ లో భాగంగా మూడు విడతల్లో 57,983 మంది రైతులకు రూ. 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటివిడత రుణమాఫీలో 28,801 మంది రైతులకు 136 కోట్ల 64 లక్షల 86 వేల 132 రూపాయలు, రెండో విడతలో 17309 మంది రైతులకు రూ.147 కోట్ల 33 లక్షల 79 వేల 632 రూపాయలు, మూడో విడుతలో 11873 రైతులకు 131 కోట్ల 36 లక్షల 18 వేల 568 రూపాయలు రుణమాఫీ నగదు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయం మరియు సహకార శాఖ పంట రుణాలు రుణ మాఫీ 2024 ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారానికి మార్గదర్శకాలు సూచనలను కలెక్టర్ ప్రకటించారు

1. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు/ సహకార సంఘాల రుణాకు మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారు.
2. ఫిర్యాదుల యొక్క అన్ని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా ఐ- పోర్టల్ (www.clw.telangana.gov.in)లో రైతు సమాచార పత్రాన్ని యాక్సెస్ చేయాలి మరియు రైతు సమాచార పత్రం (రైతు సమాచార పత్రం) కాపీని రైతుతో పంచుకోవాలి.
3. ఆధార్ తప్పుగా ఉన్న సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు నుండి ఆధార్ కార్డు కాపీని పొందాలి, పోర్టల్‌లో సరైన ఆధార్ అప్‌లోడ్ చేయాలి. ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాన్ని సేకరించి అప్‌లోడ్ చేయాలి.
4. కుటుంబాలు ఇంకా నిర్ణయించబడని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు ఇంటిని సందర్శించి, రైతు వెల్లడించిన ఆధార్ కాపీలు, కుటుంబ సభ్యుల సంఖ్యను తప్పనిసరిగా సంగ్రహించాలి. కుటుంబ వివరాలను మండల వ్యవసాయ అధికారులు ద్వారా తప్పనిసరిగా పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి.
5. రైతుకు రైతు పాస్‌బుక్ లేని సందర్భాల్లో, రైతు నుండి పొందిన తర్వాత దానిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు.
6. ఆధార్‌లో పేరు మరియు లోన్ ఖాతాలో పేరు మధ్య లోపాలు లేదా అసమతుల్యత ఉన్న సందర్భాల్లో, రుణం తీసుకున్న వ్యక్తి యొక్క గుర్తింపును ఏర్పాటు చేయాలి మరియు రుణం తీసుకున్న వ్యక్తి యొక్క సరైన ఆధార్ నంబర్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి.
7. అసలు మరియు వడ్డీ మొత్తంలో సరిపోని పక్షంలో, రైతు నుండి ఒక దరఖాస్తును తీసుకుని, వివరాలను క్లుప్తంగా పేర్కొంటూ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. నిర్ధారణ మరియు దిద్దుబాటు కోసం అదే సంబంధిత బ్యాంకుకు పంపబడుతుంది.
8. పై కార్యకలాపాలలో పోర్టల్‌లో నవీకరణ ఉంటుంది కాబట్టి, పోర్టల్ త్వరలో నవీకరించబడిన తర్వాత ప్రస్తుత ప్రాతినిధ్యాలు మరియు పత్రాలను సేకరించి అప్‌లోడ్ చేయవచ్చు.

# పోడు భూముల సమస్య పరిష్కరించి, అర్హులైన గిరిజనులకు హక్కులు

## కల్పించేందుకు ...విధి విధానాలు రూపకల్పన చేయాలి...

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



ఖమ్మం /తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)

పోడు భూములలో వ్యవసాయ సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధి విధానాలు రూపకల్పన చేయడం జరుగుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), అటవీశాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ మంత్రి మాట్లాడుతూ, పోడు భూముల సమస్య పరిష్కరించి అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధి విధానాలు రూపకల్పన చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులలో అర్హులైన వారిని గుర్తించాలని, భూముల విషయంలో ఏవైనా వివాదాలు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించాలని అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోడు భూముల పట్టా కొరకు గతంలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి కమిటీల ద్వారా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా అటవీ, గిరిజన సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటవీ శాఖ అనుమతులు రహదారుల నిర్మాణాలకు చర్యలు చేపట్టడంతో పాటు అడవుల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా మహిళా జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారాన్ని హత్యను ఖండించండి...

**నిందితుల్ని ఉరి తీయాలి..**
**మహిళా చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి..**
**సిట్టింగ్ జడ్జి తో విచారణ చేసి కుటుంబానికి న్యాయం చేయాలి.**
**ఎన్ వి రాకేష్ పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**




ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)

కోలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం అతి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక కామేపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో అత్యాచార బాధితురాలికి నివాళి అర్పించి ఒక నిమిషం మౌనం పాటించారు అత్యాచార ఘటనకు నిరసన వ్యక్తం చేసి ఆయన పాల్గొని మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం,వైఫల్యాల మూలంగానే అత్యాచార సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. మహిళలు విద్యార్థినీలు బస్సులో ప్రయాణ సందర్భంలో కూలీ అడ్డాలలో, నిర్మానుష ప్రాంతాలలో, విద్యాసంస్థలలో మార్కెట్, ప్రైవేట్ కంపెనీలలో ఎక్కడ చూసినా మహిళలు అభద్రతాభావానికి గురవుతున్నారని ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేని పరిస్థితుల్లో మహిళలు ఉన్నారని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా నిర్భయ చట్టాన్ని తీసుకువచ్చినా. అత్యాచార నిరోధక చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే ఇలాంటి దుర్మార్గపు సంఘటన నిలుపుదల చేయడం సాధ్యం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు యువకులు మత్తు మందు పదార్థాలకు లోనై విచక్షణారహితంగా వ్యవహరిస్తూ అత్యాచార సంఘటనలకు పాల్పడుతున్న వైనం అనేక సందర్భాలలో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు గంజాయి,డ్రగ్స్, కొకైన్ లాంటి మత్తుపదార్థాలను నిలుపుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అనేక నష్టాలను మహిళలు చవిచూడాల్సి వస్తుందని తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.కోల్‌కతాలోని ఆర్.జి.కార్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం, హత్య జరిగిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, అత్యాచారం చేసి దుర్మార్గంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్ట్ యాక్ట్ లాంటి చట్టాలను తక్షణమే అమలు చేసి మహిళా చట్టాలని ప్రతిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవంతిక శరణ్య స్వాతి నీలిమ చైతన్య అఖిల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చోరికి గురైన మేకలు: కేసు నమోదు



**పశువులకొట్టాలవద్ద వైఫై కెమెరాలు అమ ర్చిమొబైల్ కు అనుసంధానంచేసుకోవాలి**
**రాత్రి సమయంలో అనుమానాస్పద వ్యక్తు లు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనబడితే 100 కు డయల్ చేయండి ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ: బొజ్జ మహేష్**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 17/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని అన్నాసాగర్ తండాకు చెందిన కేతావత్ గోపిసింగ్ గత కొన్ని రోజులనుండి మేకల ను కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు తన వద్ద ఉన్న 48 మేకల్ని ప్రతిరోజులాగే శుక్ర వారం ఉదయం మేకలను మేతకుతీసుకెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చితనఇంటిముందు ఉన్న కొట్టంలో వేశాడు అర్ధరాత్రి 2:30 గం టల సమయంలో మేల్కొని వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు కొట్టం తలుపులు పగలగొట్టి 11 మేకలను తీసుకెళ్లారు ఇది గమనించిన ఆయన అటు ఇటు వెతికిన మేకలు కనిపించకపోవడంతో శనివారం ఎ ల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కే సు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు ఈసంర్భం గా ఆయన మాట్లాడుతూ పశువుల కొట్టా ల వద్ద రాత్రి సమయంలో కాపరులను పె ట్టుకోవాలని అలాగే వైఫై కెమెరాలను ఏ ర్పాటు చేసుకొని మొబైల్ కి అనుసంధానం చేసుకోవాలనిసూచించారు రాత్రిసమయం లో అనుమానాస్పద వ్యక్తులు గాని నెంబర్ ప్లేట్ లేని ఆటోలు టాటా ఏసీ వాహనాలు కనబడితే వెంటనే100 నెంబర్ కు ఫోన్ చే సి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూ చించారు

%ూఅవ ఘ్ఎష్ట్రఎవత్

# ఎమ్మెల్యే హరీష్ రావు కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**హరీష్ రావును భయపెట్టి ప్రజల నుంచి దూరం చేయలేరు బిఆర్ఎస్ జిల్లా నాయకులు : సంకుబాపన అనుదీప్**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.17/ అక్షరం న్యూస్

సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయం, బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడి సిగ్గుమాలిన పని అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన మాట్లాడితే దాడులు చేస్తారా, రైతు రుణ మాఫీపై హరీష్ రావు చేసిన సవాల్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వీకరించాలన్నారు. దాడులతో హరీష్ రావును భయపెట్టి ప్రజల నుంచి దూరం చేయలేరని, ప్రజల కోసం పోరాటం చేసే నాయకుడైన హరీష్ రావుపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకు ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ, హరీష్ రావు ప్రజలు పక్షాన నిలబడి నిలదీస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓర్చులేక గత రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కార్యకర్తలపై దాడులు చేయడం హరీష్ రావు ఫ్లెక్సీలు చింపివేయడం దుర్మార్గపు చర్యలని, ప్రతి పక్షాలపై దాడులతో భయపెట్టలేరన్నారని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రభుత్వానికి పరిపాలన చేత కాకనే అవినీతి ఆరోపణలు చేస్తు కాలం గడుపుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వం ఎన్ని ఇబ్బదులు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని, రైతుల రుణ మాఫీపై హరీష్ రావు చేసిన సవాల్ ను ప్రభుత్వం స్వీకరించి చర్చలుకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. అదే విద%శీ%గా ఎమ్మెల్యే అధికార క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అనుదీప్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ప్రభుత్వ ఆస్తుల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు**
**ప్రభుత్వ ఆక్రమణల పై ఫిర్యాదులను నేరుగా ఈమెయిల్ లేదా ఫోన్ ద్వారా అందించాలి**



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -17 అక్షరం న్యూస్

జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, చెరువు శిఖం భూములు మొదలగు ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా సంరక్షించడానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా లిజిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీలి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి, సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ , జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, పెద్దపల్లి ఆర్డీవో ,మంథని ఆర్డిఓ, ప్రభుత్వ ఆస్తి జ్యూరీడిక్షన్ ఉన్న తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కమిటీ సభ్యులుగా ఉంటారని, కలెక్టరేట్ ఈ-విభాగం సూపరింటెండెంట్ కమిటీ కన్వీనర్ గా పని చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, శిఖం భూములు, కుంటలను ఆక్రమణల నుంచి సంరక్షించేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పని చేస్తుందని, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని నిర్మించే నిర్మాణాలను సకాలంలో తొలగించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కమిటీ పని చేస్తుందని, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా , ఇతర మాధ్యమాల ద్వారా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై ఇక నుంచి ఎవరైనా నేరుగా dropeddapalli@gmail.com మెయిల్ ఐడీ లేదా ఫోన్ నెంబర్ 9491479020 నందు ఫిర్యాదు నమోదు చేయాలని, వెంటనే అధికారులు స్పందించి సదరు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కలకత్తా వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనలో నిందితులను ఉరి తీయాలి

**ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేసి నిందితులను శిక్షించాలి**
**టీపీసీసీ సభ్యులు: నాగా సీతారాములు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.17/ అక్షరం న్యూస్

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో వైద్య విద్యార్థిని అత్యాచారం ఘటనకు బాధ్యులను ఉరి తీయాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తా సంఘటన అత్యంత దారుణమని , ఇప్పటివరకు బాధ్యులను గుర్తించకపోవడం శోచనీయం అన్నారు. ఈ సంఘటనతో ముడిపడిన వారిని వెంటనే ఉరి తీయాలన్నారు. వైద్యో నారాయణో హరి అని చెప్పుకునే భారత దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధాకరమన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేసి నిందితులను బహిరంగంగా ఉరితీయాలన్నారు.

# ఈ నెల 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)



ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు.. పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాలయంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ...




ఖమ్మం/తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్)

భారత దేశంలో మూడోవ సారి బిజెపి అధికారంలోకి రావడంతో మతల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం సుందరయ్య భవన్ లో జరిగిన రిటైర్ ఉద్యోగస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు . ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ ఎస్ ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని,
ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, కళ్యాణం నాగేశ్వరరావు, కృష్ణయ్య, వాసిరెడ్డి వీరభద్రం, గణపతి, టిఎన్ రావు, మధుసూధన్ రావు, పిల్లలమర్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి...


**గోరక్షకులకు అండగా ఉండాలి.**
**హిందూ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగి అతిధి మహారాజ్.**

కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 17 (అక్షరం న్యూస్)



గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటూ, గోరక్ష కులకు అండగా ఉండాలని హిందూ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగి అతిధి మహారాజ్ స్వామీజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శ్రావణమాసం సందర్భంగా గోవులకు పూజలు చేసే క్రమంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ లోని మిషన్ వందే గోమాతరం సంస్థ వ్యవస్థాపకులు సీపెల్లి వీర మద్విరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో శనివారం పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా సుమారు 50 మంది శిష్య బృందం సమక్షంలో స్వామిజి ఆధ్వర్యంలో గోవులకు విశేష పూజలు నిర్వహించారు.గోవు పాలు తల్లి పాలతో సమానమని అందుకే గోవును గోమాత గా భావిస్తామని తెలిపారు గోవులను రక్షించే ఉద్దేశ్యంతో పోరాడే వారిపై కేసులు పెట్టి వీధించే చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ ప్రతీ రోజూ గోవులపై దారుణమైన ఆకృత్యాలు జరుగుతున్నా కూడా స్థానిక అధికార యంత్రాంగం పట్టించుకోవడం అన్నారు.కబేలాలకు తరలించే గోవులను రక్షించే విదంగా హిందూ సంస్థలు పనిచేయాలని సూచించారు.గోవులను రక్షించే కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉండాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మిషన్ వందే గోమాతరం సంస్థ సభ్యులు వేణు, విహెచ్ పి జిల్లా నాయకులు ఉట్కూరి రాధాకృష్ణా రెడ్డి,న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి, ఎడ్ల భూంరెడ్డి, మొలుగూరి కిషోర్, వేల్పుల ఒదయ్య, మార్క హరి క్రిష్ణ, దుర్గుంటి శేఖర్ రెడ్డి, సిద్ధ శ్రీనివాస్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

# నేడు పద్మశాలి సంఘం ఎన్నికలు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పద్మశాలి కుల సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించనున్నామని ఈ మేరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఆదివారం రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ కు సంబంధించిన ఓటర్లు వారి యొక్క ఓటు హక్కు ను పద్మశాలి ట్రస్ట్ భవన ఋషి కాలనీ లో పోలింగ్ బూత్ లో వినియోగించుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్, శ్రీరామ్ కాలనీ, శంషాబాద్, లక్ష్మీగూడ, పద్మశాలిపురం, కాటేదాన్, ఆపో్క కాలనీ, గణేష్ నగర్, అత్తాపూర్, మార్కండేయ నగర్, బాబుల్ రెడ్డి నగర్, టి ఎన్ యు ఎస్ కాలనీ, మధువన్ కాలనీ, బాంబే కాలనీ, భావనఋషికాలనీలకు చెందిన వారు ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికే ఓటు హక్కు అవకాశం ఉందని వివరించారు.0

## అంగన్‌వాడీ కేంద్రంలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న నవయువ యూత్ క్లబ్ సభ్యులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**
అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు పేర్కొన్నారు. రక్షా బంధన్ పండుగ సందర్భంగా నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి సెక్టార్ బాబుల్ రెడ్డినగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు చిన్నారులకు రాఖీలు కట్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే అన్నచెల్లులు, అక్కతమ్ముడు వంటి బంధాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో వాటి గొప్ప తనాన్ని చాటి చెప్పవచ్చని వివరించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలలో వారాంతంలో భాగంగా ప్రతి శనివారం రోజు జరుపుకుని ప్రకృతి సంరక్షణ యాక్టివిటీ నిర్వహించారు. దీనిలో భాగంగా అంగన్వాడి పిల్లలకు చెట్లు, పువ్వులు, పచ్చదనము గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు అనిత, మాధవి, లక్ష్మి సంగీత, వినయ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా ఉంటాం : నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమకు తెలియజేయాలని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబులు అన్నారు. శనివారం కోకాపేట్ ప్రభుత్వ స్కూల్లో సత్యం సుందరం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు 500 బ్యాగ్‌లు, 2500 నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం ముందుకు వచ్చి బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ చేసిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మెన్ గోపాల్ సింగ్, పిసిసి ప్రతినిధి ఎం.జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు అలివేలు, స్కూల్ చైర్మెన్ భాగ్యలక్ష్మి, లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మిట్ పెట్టుకొని సురక్షిత ప్రయాణం చేయాలి : సి. ఐ. నరేష్



కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందర వాహనాలను బిచ్కుంద సి. ఐ. నరేష్ ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగిందని మద్నూర్ ఎస్సై కొండా విజయ్ తెలిపారు. శనివారం రోజున సాయంత్రం సి. ఐ. నరేష్ సర్కిల్ పరిధిలోని ఎస్సైల సహాయం తో ప్రతి వాహనానికి తనిఖీ చేసి వాహనం పేపర్లు, ఇన్సూరెన్స్, నంబర్ ప్లేట్లు లేని 20 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. 4 గురు వాహన దారులు మద్యం సేవించి ఉండటం తో కేసు నమోదు చేయడం జరిగింది. ఒక్క సారిగా మద్నూర్ కేంద్రంలో వాహనాలను పోలీస్ సిబ్బంది క్షుణంగా పరశీలన చేయడం తో వాహన దారులు ఇబ్బందులకు గురికావడం జరిగింది. బిచ్కుంద సి. ఐ. నరేష్ వాహన దారులకు మాట్లాడుతూ వాహనాలను మైనర్ లు వాహనాలు నడపారాదని, ప్రయాణం చేసే సమయంలో తప్పకుండ హెల్మిట్ పెట్టుకొని సురక్షిత ప్రయాణం చేయాలనీ కోరారు. ఇంట్లో పెద్ద వారు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఇచ్చిన యెడల ఇద్దరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఆవేశంలో వాహనాలను నడపారాదని తెలిపారు. వాహనాల యొక్క చట్టాలను అనుసరించి వాటిని గౌరవించి వాహనాలు నడపాలని కోరారు. ప్రతి ఒక్కరు తప్పకుండ వాహనం నడుపేటప్పుడు హెల్మిట్, ఆర్. సి, ఇన్సూరెన్స్, , వాహనాలకు రెండు వైపులా నంబర్ ప్లేట్లు పెట్టి వాహనాలను నడపాలని కోరారు. పేపర్లు లేని వాహనాలు నడపరాదని తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, రోడ్డు రవాణా యొక్క సూచనలు, సలహాలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలనీ కోరారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ తో వాహన దారులు ఒక్కసారిగా కంగుతిన్నారు. మద్యం తాగి వాహనాలు నడపారాదని తెలిపారు. వాహనాల తనిఖీ లో నలుగురు ఎస్సైలు , కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి దమ్మపేట వైద్యాధికారి మణిదీప్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 17/ అక్షర న్యూస్ :-**
మండల కేంద్రంలోని వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి మణిదీప్ తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల పట్ల వ్యాపించే అకాల జ్వరాలు పట్ల స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఆరోగ్యం పట్ల అనుమానం కలిగిన వెంటనే ప్రభుత్వ వైద్యశాల నందు నందు తగు సూచనలను పాటించాలని ఆయన కోరారు. ఈ సీజనల్ వ్యాధులు వ్యాపించడం తమ యొక్క జాగ్రత్త పై ఉంటుందని, ప్రతి ఇంటిలోని ప్రజలు తమ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన మండల ప్రజలకు తెలియజేశారు. స్థానిక ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురి అయిన ప్రభుత్వ వైద్యశాల నందు వైద్యం అందించబడుతుందని, ముందస్తుగా వైద్య అధికారిని సంప్రదించాలని వైద్యాధికారి మణిదీప్ కోరారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

## - శంషాబాద్ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది డిమాండ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**
కలకత్తా ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్ లో డాక్టర్ హత్యాచారం హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని శంషాబాద్ లో అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు సిబ్బంది డిమాండ్ చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం రోజు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు కలకత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్లో పనిచేస్తున్న డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్యకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం రోజు దాదాపు 1000వెయ్యిమంది డాక్టర్ సిబ్బందితో శంషాబాద్ లోని పలు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు సిబ్బంది బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిపై గాల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. అనంతరం అక్కడి నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి సేవ్ డాక్టర్ సేవ్ సొసైటీ జస్టిస్ ఫర్ కలకత్తా రేప్ అండ్ మర్డర్ విక్టిమ్ అనే స్లోగన్ తో నినాదాలు చేస్తూ శంషాబాద్ డిసిపి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ.. దేశంలో డ్రగ్స్ మహమ్మారితో ఇలాంటి ఎన్నో దారుణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ని కట్టడి చేయాలని లేని పక్షంలో ఇలాంటి దాడులు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని వారు డిమాండ్ చేశారు. అనంతరం శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శంషాబాద్ లో రూరల్, ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళలకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100 నెంబర్కు ఫోన్ చేయాలని, ఐదు నిమిషాల్లో అందుబాటులోకి వచ్చి కాపాడుతామని తెలిపారు. ఈ ర్యాలీలో డాక్టర్ ప్రేమ్ రాజ్, రామయ్య హాస్పిటల్ డాక్టర్ అమరేందర్ రెడ్డి, ట్రైడెంట్ హాస్పిటల్ డాక్టర్ సత్యం యాదవ్, శ్రీనివాస్ హాస్పిటల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఉషా రెడ్డి, లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ స్మిత రామ్ రాజ్, సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్స్, ఆర్కాన్ హాస్పిటల్ డాక్టర్స్, ఫ్లూటస్ హాస్పిటల్ డాక్టర్స్, దేవి హాస్పిటల్ డాక్టర్ వసంత లక్ష్మి, ఈషా హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిలిస్తే పలికే ఆరోగ్య ప్రదాతగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 17 / అక్షరం న్యూస్ :-**
గత అసెంబ్లీ ఎన్నికలలో రాజకీయ దురంధరులను వంటి చేత్తో మట్టిగరిపించి కాంగ్రెస్ పార్టీ తరపు నుండి అశ్వరావుపేట శాసనసభ్యులుగా అత్యధిక మెజారిటీతో విజయ దుందుభి మోగించిన దమ్మపేట మండల ముద్దుబిడ్డ జారే ఆదినారాయణ తన నియోజకవర్గ ప్రజలకు నేడు అవసరమన్నా అంటే , అన్ని విధాలుగా నేనున్నా అంటూ తమ వంతు సహాయ సౌకర్యాలు అందిస్తున్న మహా నాయకుడు జారే అని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలకు ముందే తనదైన శైలిలో ప్రజలతో మమేకమై వారి కష్టనష్టాలు తెలుసుకున్న నాయకుడిగా గెలుపొందిన వెంటనే ఇచ్చిన వాగ్దానాలు త్వరితగతిన పూర్తి చేస్తూ,నిజమైన ప్రజానాయకుడిగా రాజకీయ, కుల మత అతీతంగా తనదైన శైలిలో సేవలందిస్తూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా అత్యధిక గిరిజన ప్రాంతమైన దమ్మపేట మండలానికి సంబంధించిన ఏ ఒక్క నిరుపేదైనా సరే ఆరోగ్య పరిస్థితి క్షీణించిందని తెలుసుకున్న వెంటనే రాష్ట్ర రాజధాని లోని ప్రత్యేక దవాఖాననందు అనకూడదు ఎంతోమందికి ఆరోగ్య సేవలు అందించిన ఆరోగ్య ప్రదాతగా వెలుగొందుతున్నారు. దమ్మపేట పరిధిలోని ఎటువంటి సమస్యలు ఉన్న మండల నాయకులు స్థానిక శాసనసభ్యుల అత్యంత సన్నిహితులు చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు, కక్కిరాల రమేష్, జాతీయ సేవాదళ్ సభ్యులు ఉలవల రాంబాబు, కేవీ సత్యనారాయణ గోపి శాస్త్రి ఆధ్వర్యంలో అనునిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ప్రజాసేవనందిస్తున్నారు.



## కేటీఆర్ ను టార్గెట్ చేయడం తగదు - పట్లోళ్ల రూపా రెడ్డి




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 17/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను ఐటీ హబ్ గా తీర్చి దిద్దిన కల్వకుంట్ల తారక రామారావు నిద్ర పోతున్న ప్రభుత్వానికి అమూల్యమైన సలహాగా ఉచిత బస్సులో సీట్ల పెంపు చేయమని, పొరపాటున మహిళల ఉచిత బస్ ప్రయాణంపై చిన్నపాటి మాటకి మహిళా కమిషన్ స్పందించి నోటీసులు జారీ చేయడం పట్ల మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి అభ్యంతరం తెలిపారు. రోజు రోజూకి మహిళలపై జరుగుతున్న సామూహిక అత్యాచారాలు ద్విగిణీకృతం కాగా మహిళలపై దోపిడీలు జరుగుతున్నా కానరాని కబోధిలాగా మహిళా కమిషన్ స్పందించకుండా మిన్నకుండడం కూడా విడ్డూరమే అని తెలిపారు. ఒక మానవతా వాదిగా సహోదరి మణులందరికీ తాను క్షమాపణలు కోరిన పిదప కూడా రాజకీయ రంగులు పూసి సంకుచిత భావాలతో, రాజకీయాలలో అబద్దాలతో పూట గడుపుకుంటూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తలపెట్టిన కేటీఆర్ యొక్క ఫోటోను దహన పరిచినందుకు పర్యవసానంగా మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున మర్రిచెట్టు వద్ద హాజరై కల్వకుంట్ల తారక రామారావు ఫోటోకు క్షీరాభిషేకం గావించి, పాలతో కళ్ళాపి చల్లి అట్టి స్థలాన్ని శుద్ధి చేసి పండుగ చేసుకోవడం జరిగిందని సీతారాం ధూళిపాళ వివరించారు. సిద్దిపేట బీఆర్ఎస్ శాసన సభ్యుడు తన్నీరు హరీశ్ రావు ఆఫీసుపై భౌతిక దాడులను ఖండించారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, లతా గౌడ్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, రాజేంద్ర ప్రసాద్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఆరిఫ్, బొద్దు శ్రీధర్ , యాలల కిరణ్, రేఖా, మంజు, సింధు, సంగం ప్రశాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన ఎడ్యుకేషన్ ఫెయిర్

**హైదరాబాద్ (అక్షరంన్యూస్):**
అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించడం ప్రతిఒక్క విద్యార్థి కల.దాన్ని నెరవేర్చుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ఏ యూనివర్సిటీలో చదవాలి ? దానికయ్యే ఖర్చెంత ? ఉద్యోగావకాశాలు ఎలా ? అన్నదానిపై చాలామందికి సందేహాలు ఉంటాయి. వాటన్నింటిని నివృత్తి చేసేందుకు అమెరికా రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం మాదాపూర్ ఐటీసీ కోహినూర్ హొటల్(లో ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభమైంది. ఈనెల 16 నుంచి 25 వరకు జరిగే ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను యూఎస్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ పబ్లిక్ ఎఫైర్స్ ఆఫీసర్ అలెగ్జాండర్ మెక్‌లారన్ ప్రారంభించారు. ఇందులో 55 యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొనగా, 1500 మందికి పైగా విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ భారతీయ విద్యార్థుల్లో అధికశాతం ఉన్నతవిద్య కోసం అమెరికాను ఎంచుకుంటున్నారన్నారు. యూఎసలో విద్యనభ్యసిస్తున్న భారతీయుల్లో అధికశాతం ఏపీ, తెలంగాణ వారు ఉంటున్నారన్న ఆయన హైదరాబాద్ నుంచి తమ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు కాగా, విద్యార్థి వీసా ప్రక్రియ, స్కాలర్‌షిపలు, క్యాంపస్ జీవితం తదితరాంశాలను కాన్సులేట్ అధికారులు విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ ఫెయిర్‌కు వచ్చేదాది జూన్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసుకునే వారే కాకుండా తమ అండర్ గ్రాడ్యుయేషన్‌ను యూఎసలో అభ్యసించాలని ఆరాటపడుతున్న విద్యార్థులు పలువురు హాజరుకావడం విశేషం.మా అమ్మాయి కోసం వచ్చాం.. మా అమ్మాయి ప్రస్తుతం 9వ తరగతి చదువుతోంది. మరో మూడేళ్ల తర్వాత యూఎస్‌కు పంపాలనేది ఆలోచన. ఇక్కడికి రావడం వల్ల స్కాలర్‌షిప్ విధానం ఎలా ఉంటుంది? ఫీజులు ఎంత ఉంటాయి ? అనే అంశాలు తెలిశాయి.సందేహాలు నివృత్తి.. మేము ఇంజినీరింగ్ చేస్తున్నాము. యూ ఎస్‌లో ఎంఎస్ చేయాలనేది డ్రీమ్. ఇప్పటినుంచే తెలుసుకుంటే మంచిదని వచ్చాం. సైబర్ సెక్యూరిటీలో కోర్సు చేయాలని ఉంది. ఫీజు కాస్త ఎక్కువనే చెబుతున్నారు. స్కాలర్‌షిప్ వస్తే ఇబ్బంది ఉండదు.ప్రైవేట్ వర్సిటీలే అధికం.. మేం వరంగల్ నుంచి వచ్చాం. అందరం ఫైనలియర్ విద్యార్థులం. యూఎసకు వెళ్లాలనుకుంటున్నాం. అత్యధిక శాతం ప్రైవేట్ యూనివర్సిటీలే వచ్చాయి. సమాచారం బాగానే ఇచ్చారు. మా ప్లానింగ్‌కు మంచిగా తోడ్పడుతుంది.




# భారీ వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



**హైదరాబాద్ (అక్షరంన్యూస్):**
తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, పరిసర ప్రాంతాలను ఆనుకొని దక్షిణ కేరళ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, పరిసరాల్లో ఉందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని వాతావరణశాఖ పేర్కొంది. కొంకణ్ నుంచి ఆగ్నేయ అరేబియా సముద్రం వరకు ఉన్న ద్రోణి.. ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఇంటీరియర్ కర్ణాకట నుంచి కొమోరియన్ ప్రాంతం వరకు దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుపడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం నుంచి మంగళవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రిసిఇల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది

## బీజేపీ, కాంగ్రెస్ పొలిటికల్ గేమ్..
# మధ్యలో ఇరుక్కున్న బీఆర్ఎస్..!



హైదరాబాద్ -(అక్షరంన్యూస్)

తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం తర్వాత.. సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం, కొందరు ఎమ్మెల్యేలు సైతం హస్తం గూటికి చేరడంతో తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందంటూ ప్రచారం జరుగుతోంది.మరోవైపు పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవడానికి, శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడానికి సంప్రదింపులు జరుపుతున్నాయి. ఇప్పటికే 9మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం 26మందిని చేర్చుకుంటే బీఆర్ఎస్ శాసనసభ పక్షం కాంగ్రెస్‌లో విలీనమైనట్లవుతుంది. దీంతో మరో 17మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం సిద్ధం చేశారు. ఇదే సమయంలో బీజేపీలో చేరేందుకు కొందరు ఎమ్మెల్యేలు ఆసక్తి చూపిస్తున్నా.. రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేయాలని షరతులు పెట్టడంతో ఆచితూచి వ్యవహరిస్తున్నారట. ఎమ్మెల్యే చేరికల అంశం ఓవైపు కొనసాగుతుండగానే బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. రేవంత్ రెడ్డి పక్కా సమాచారంతోనే ఈ వ్యాఖ్యలు చేశారా.. లేదంటే వ్యూహంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారా అనేది తెలియాల్సి ఉంది. ఓవైపు బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన కొద్దిసేపటికే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరో బాంబు పేల్చారు. బండి సంజయ్ రేవంత్‌రెడ్డికి కౌంటర్ ఇచ్చేందుకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. రేవంత్, సంజయ్ పోటాపోటీగా స్టేట్‌మెంట్లపై బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. తాము ఏ పార్టీలో విలీనం కాబోమని.. ఒంటరిగానే బీఆర్ఎస్ ముందుకెళ్తోందని కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి.పెట్టుబడుల సాధనకు.. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్!రేవంత్ వ్యాఖ్యల వెనుక..బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందంటూనే.. కేసీఆర్‌కు గవర్నర్ అవుతారని, హరీష్‌రావును అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఎన్నుకుని.. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి ఇస్తారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కవితకు బెయిల్ రావడంతో పాటు ఆమెను రాజ్యసభకు పంపిస్తారని రేవంత్ రెడ్డి చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందా అనే విషయంలోనే అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణలో కొంత బలహీనపడుతోంది. వాస్తవానికి బీఆర్ఎస్ బలహీనపడితే ఆ స్థానంలో తాము బలపడొచ్చని బీజేపీ లెక్కలు కడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ప్రచారం జోరుగా సాగుతోంది.

# దసరా నుంచి స్కిల్ వర్సిటీ.. ఆరు కోర్సులకు అడ్మిషన్లు



హైదరాబాద్ - (అక్షరంన్యూస్)

దసరా నుంచి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభమవుతుందని సీఎస్ శాంతి కుమారి చెప్పారు. ఇవాళ సెక్రటేరియట్ లో ఈ స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధి విధానాల ఖరారు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు రూపుదిద్దుకున్నాఈ వర్సిటీకి ఆనంద్ మహీంద్రను చైర్మన్ గా ,శ్రీనివాస సి రాజును కో చైర్మన్ గా నియమించామని అన్నారు. మొత్తం 20 కోర్సులు ప్రారంభించాలని భావించామని, ఈ సారి ఆరు కోర్సులను ప్రారంభిస్తామని అన్నారు.ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకు స్థాపన చేశారని, ఈ నిర్మాణ పనులు ముగిసేంతవరకు ఈ యూనివర్సిటీ ని తాత్కాలిక భవనంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు గాను, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా గానీ, నాక్ లేదా నిథమ్ లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20 కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించగా, తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలోనూ సర్టిఫికెట్ కోర్స్ లు, డిప్లొమా కోర్సులను ప్రారంభించనున్నట్టు తెలిపారు.వివిధ విభాగాల్లో శిక్షణ నిమిత్తం దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ , న్యాక్ , డాక్టర్ రెడ్డీస్, టీవీఏజీఏ , అదానీ సంస్థలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని అన్నారు. వీరితోపాటు సీఐఐ కూడా ముందుకు వచ్చిందని వెల్లడించారు. ఈ యూనివర్సిటీ కి సంబంధించిన లోగో ను, వెబ్ సైట్ ను ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ యూనివర్సిటీ లో కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో కూడిన ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామ కృష్ణారావు, జయేష్ రంజన్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసి ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ వెంకట రమణ, శ్రీని రాజు, వీవీఎల్ఎస్ సుబ్బారావు పాల్గొన్నారు

**తాత్కాలిక భవనంలో తరగతులు -పరిశీలనలో మూడు భవనాలు**

**20 కోర్సుల గుర్తింపు.. ఆరింటిలో అడ్మిషన్లు**

**-భాగస్వామ్యానికి 40 కంపెనీల ఆసక్తి**

**త్వరలో వెబ్ సైట్, లోగో విడుదల చేస్తం -సీఎస్ శాంతి కుమారి వెల్లడి**

# మీరు దేశం వీడండి మేం డబ్బులిస్తాం.. ఆ దేశ విచిత్ర ప్రతిపాదన



దేశ పౌరుల వలసలు నియంత్రించాలని చాలా దేశాలు ప్రయత్నిస్తాయి. కానీ, స్వీడన్ మాత్రం వేరే దేశాల్లో పుట్టి ప్రస్తుతం స్వీడన్‌లో నివాసం ఉంటున్న పౌరులకు ఒక పథకాన్ని తీసుకొచ్చింది.

దీని ప్రకారం ఇతర దేశాల్లో జన్మించి అనంతరం స్వీడన్లో స్థిరపడిన పౌరులు దేశం వీడితే కొంత సొమ్మును బహుమతిగా ఇవ్వనుంది. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చులు సైతం ప్రభుత్వమే భరిస్తుంది. ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మరియా మాల్మెర్ స్టెనార్గర్డ్ ఈ మేరకు వెల్లడించారు.

స్వీడన్‌లో నివసిస్తున్న వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడితే 10వేల స్వీడన్ క్రౌన్స్.. అంటే భారత కరెన్సీ ప్రకారం రూ. 80 వేలు ఇస్తారు. ఇక, చిన్నారులకు అందులో సగం అందజేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. వీటితో పాటు వారి ప్రయాణానికి కావలసిన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇప్పటి వరకు ఈ పథకాన్ని కేవలం వలసదారులకే వర్తింపజేసింది. ఇప్పటి నుంచి వేరే దేశాల్లో పుట్టిన స్వీడన్ పౌరులు(స్వీడన్ పాస్‌పోర్టు కలిగినవారు) దీన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇందుకు ఇచ్చే గ్రాంట్‌ని సైతం పెంచుతున్నట్లు పేర్కొనింది.

20 ఏళ్లలో భారీగా పెరిగిన జనాభా..ఇటువంటి విభిన్నమైన ప్రతిపాదనలు ఏర్పాటుకు ప్రధాన కారణం దేశ జనాభా పెరగడమే. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి స్వీడన్‌కు వలసలు వస్తుండడంతో గత 20 ఏళ్లలో జనాభా భారీగా పెరిగింది. 20లక్షలకు పైగా వలసదారులు ఉన్నారు. జనాభా నియంత్రణకు 2015లో వలసలపై ఆంక్షలు పెట్టినప్పటికీ అది పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో జనాభా నియంత్రణకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది.'వివిధ దేశాల నుంచి వలస వస్తున్న ప్రజలు స్వీడన్ వాతావరణంలో ఇమడలేకపోతున్నారు. అటువంటి వారికి ఇది గొప్ప అవకాశం' అని ఇమిగ్రేషన్ మంత్రి మాల్మెర్ పేర్కొన్నారు.అయితే స్వీడన్ ప్రతిపాదనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. భారత ఆర్థికవేత్త, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. 'స్వీడన్ ప్రభుత్వం ఆ దేశ పౌరులు, వలసదారులను దేశం విడిచి వెళ్లమని సరికొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇది ఎలాంటి ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది?' అని ప్రశ్నించారు. వి-డెమ్ ఇన్‌స్టిట్యూట్ స్వీడన్ చేసిన ప్రతిపాదనలకు ఎన్ని పాయింట్లు ఇస్తుందో చూడాలని విమర్శించారు.

# పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలు దగ్ధం



ధవళేశ్వరం: పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలు దగ్ధమవడం కలకలం సృష్టిస్తోంది. పోలవరం ఎడమ ప్రధాన కాల్వకు సంబంధించిన దస్త్రాలు దగ్ధమయ్యాయి.కార్యాలయంలోని అధికారులే కాల్చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూసేకరణకు సంబంధించి లబ్ధిదారులకు పరిహారం విషయంలో అక్రమాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఘటనా స్థలంలో సగం కాలిపోయిన దస్త్రాలను ధవళేశ్వరం పోలీసుల స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. కాల్చివేసిన దస్త్రాలను ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివజ్యోతి, డీఎస్పీ భవ్య కిషోర్, స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అందజేసిన పరిహారానికి సంబంధించిన దస్త్రాలుగా ప్రాథమికంగా నిర్ధరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుమతి తీసుకోకుండానే శుక్రవారం రాత్రి దస్త్రాలను దగ్ధం చేసిన కార్యాలయ సిబ్బందిని అధికారుల బృందం విచారిస్తోంది.

# 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరు..

సూర్యాపేట: (అక్షరంన్యూస్)

2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.ప్రధాని మోడీని అడ్డుకున్నాం..ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

టికెట్ కష్టమే..!సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు.

చురుగ్గా ప్రచారం చేయండి..కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# పాక్షిక రుణమాఫీ చేసినందుకు సీఎం క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్ - (అక్షరంన్యూస్)



రుణమాఫీ పాక్షికంగా చేశామని చెబితే ఒప్పుకొంటాం కానీ.. మొత్తం చేశామంటే అంగీకరించేది లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ మొత్తం రూ.31 వేల కోట్లని కేబినెట్‌లో చెప్పారని తెలిపారు. కానీ రూ.14 వేల కోట్లు కోత పెట్టి మొత్తం చేశామంటున్నారని విమర్శించారు. పాక్షిక రుణమాఫీ చేసినందుకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 46 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు."రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రుణమాఫీ సంపూర్ణంగా అయిందో లేదో రైతన్నలనే నేరుగా అడుగుదాం. రేవంత్‌రెడ్డి చరిత్ర, నా చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలుసు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని మాట తప్పింది ఎవరు? ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర నాది. రుణమాఫీ, 6 గ్యారంటీలు సంపూర్ణంగా చేస్తేనే రాజీనామా చేస్తానన్నాను. ఆరు గ్యారంటీల సంగతి ఏమో కానీ, రుణమాఫీ కూడా మొత్తం చేయలేదు. రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య ఎలా తగ్గింది. రైతులకు ఎగ్గొడితేనే లబ్ధిదారుల సంఖ్య తగ్గింది. సంపూర్ణంగా అమలు చేశామని రేవంత్‌రెడ్డి చెప్పగలరా? కాంగ్రెస్ రుణమాఫీ చేసింది 22 లక్షల మంది రైతులకే. 26 లక్షల మందికి అమలు కాలేదు.రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని అడిగితే నన్ను వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. కేసీఆర్ హయాంలో జూన్, జులైలోనే రైతుబంధు డబ్బులు అందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఇప్పటికీ ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి. రుణమాఫీకి అర్హులైన రైతులు ఎందరు? ఎంతమంది రైతులకు అందించారో చెప్పాలి. రైతుల ఖాతాల్లో ఎంత డబ్బు జమ చేశారు? ఇంకా ఎంత మంది ఖాతాల్లో డబ్బులు వేయాలో చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...



**అక్షరంన్యూస్:** ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు లక్ష 116 వేల రూపాయలు అందించిన ఘనత కేసిఆర్ దేనని అందులో భాగంగా ఈరోజు అల్వాల్ తాసిల్దార్ కార్యాలయంలో 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కూడా పేద ఆడపిల్లల పెళ్లిళ్లలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడాన్ని సంతోషిస్తూ, వాటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా తులం బంగారం కూడా పేద ఆడపిల్లలకు అందించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్, స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 17:** ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన ప్రొఫెసర్ కొదండరాం రెడ్డిని హైదరాబాద్ లో ని ఆయన నివాసంలో సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయగా, సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్య క్రుడు గంగుల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరందాస్, సంతోష్ కుమార్, యెడ్ల శ్రీనివాస్, భాస్కర్, చక్రపాణి, రవి తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలకు దీప్తి మహిళా సమితి మిషన్ల బహుకరణ




**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల కోసం దీప్తి మహిళా సమితి శనివారం 2 సానిటరీ నాప్కిన్ వేస్టేజీ దహనం చేసే మిషన్ లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు డాక్టర్ చిన్మయి దాస్ ఉపాధ్యక్షురాలు జోత్స్న త్రిపాటి ప్రధాన కార్యదర్శి సుచితా కుమార్ బాల భవన్ ఇంచార్జ్ రూప సింగరాయ వెల్ఫేర్ సెక్రెటరీ ఆర్తి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జయరాజ్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయిదాస్ మాట్లాడుతూ బాలికలకు పరిశుభ్రత అవసరాలను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత అంశాలను తెలియజేశారు. బాలికల కోసంచేపడుతున్న హెచ్ ఆర్ అధికారి శ్రీనివాస్ వివరించారు.

## జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్గా డాక్టర్ నిజాం బాధ్యతలు స్వీకరణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 17/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి ప్రభుత్వజూనియ ర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ ని జాం శనివారం బాధ్యతలు స్వీకరించారు సాధారణ బదిలీలలో భాగంగా ఇప్పటివర కు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించిన హేమచందర్ బదిలీ అయ్యారు ఈసంద ర్భంగా బదిలీ ఐన హేమచందర్ నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నిజాంకు కళాశాల అధ్యాపకులు శాలువా తో సన్మానించి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అసి స్టెంట్ శ్రీనివాసచారి అధ్యాపక అధ్యాపకేత ర బృందం పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 17/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఏప్రిల్ 24నగుంటిగారిసురేందర్ అనే వ్యక్తి తనఒప్పో ఏ17 కె మోడల్ గలఫోన్ పో యిందని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేయగా సిఈఐఆర్ పోర్టల్ లో వివరా లను నమోదు చేసి పోయిన ఫోన్ ను గు ర్తించి శనివారం బాధితునికి ఎల్లారెడ్డి పట్ట ణ ఎస్సై బొజ్జ మహేష్ అందజేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరై నా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న దొంగత నానికి గురైన అట్టి ఫోన్ వివరాలను సిఈ ఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని దీనిని ప్రజలంద రూ గమనించి సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు అదే విధంగాఎవరికైనా మొబైల్ ఫోన్లు కానీ ఇతర వస్తువులు దొరి కితే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్ప గించాలని సూచించారు దొరికిన మొబైల్ లను గాని వస్తువులను గాని తమ వద్ద ఉంచుకోవడం కూడా నేరమని తెలిపారు ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు

# అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి**

**- వైద్యురాలపై అత్యాచారం హత్యను నిరసిస్తూ ర్యాలీ చేపట్టిన వైద్యులు**




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 17 అక్షరం న్యూస్:** కోల్ కత్తాలో ఆర్ జి కర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం హత్య ఘటనపై నిందితుడిని శిక్షించాలని నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం రోజున పెద్దపల్లిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లందరూ ఓపిని బై కట్ చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది బెంగాల్ లోనీ కలకత్తా నగరంలో మెడికల్ కాలేజీలో డాక్టర్ ట్రైనింగ్ చేస్తున్న జూనియర్ డాక్టర్ని కిరాతకంగా సామూహిక అత్యాచారం చేసి చంపడం జరిగింది ఈ హత్యాకాండకు వ్యతిరేకంగా కలకత్తాలో గొంతు ఎత్తినందుకు అల్లరి మూకలు దాదాపు 40 నుండి 50 మంది హాస్పిటల్ లో రేప్ చేసినటువంటి ప్లేస్ లో ఆనవాళ్లు దొరకకుండా హాస్పిటల్ ను ధ్వంసం చేయడం జరిగిందని సభ్య సమాజం తలదించుకునేలా ఈ చర్యకు నిరసనగా భారతదేశ డాక్టర్లందరూ ఓపిని మానేసి బందును పాటిస్తూ ర్యాలీలు నిర్వహించడం జరిగింది డాక్టర్లందరూ మరియు సమాజం కూడా ఇటువంటి ఆడవాళ్ళపై మహిళలపై చేసే ఆకృత్యాలు నిరసించాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి డాక్టర్లు తెలియజేశారు రోజురోజుకు డాక్టర్లపై హింస పెరుగుతూ డాక్టర్ వృత్తిని సవాల్ చేస్తూ ప్రాణాలు పోసే డాక్టర్లకు ప్రాణాలు తీసే చర్యలు నిరసిస్తూ ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో పెద్దపల్లి డాక్టర్ల సిబ్బంది అలాగే పౌర సమాజం ఎన్జీవోలు మద్దతుగా నిలవడం జరిగింది వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఎవరైతే ఈ హింసకాండ కు ఈ దౌర్జన్యానికి పాల్పడిన వాళ్లను వెంటనే ఉరితీయాలని ముక్తకంఠంతో ఖండించడం జరిగింది ఈ ర్యాలీలో ఐఎంఎ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రణీత్ సీనియర్ డాక్టర్లు డాక్టర్ టివి రావు డాక్టర్ మల్లేశం డాక్టర్ విజయ మేం డాక్టర్ రోహిత్ డాక్టర్ స్వరూప్ కిరణ్ డాక్టర్ రాజేందర్ రెడ్డి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వ వినోద్ విజిత్ రావు హరీష్ ఆనంద్ రావు అనిల్ భాష మరియు వివిధ హాస్పిటల్ సిబ్బంది సమాజ సేవకులు వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారుద.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి





**- ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వినతి అందజేత**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 17 :** సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని వరంగల్ దీక్ష సాక్షిగా ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని, తక్షణమే తమను రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ప్రజా పాలన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, సంతోష్ కుమార్, జనగామ జిల్లా టి సి ఆర్.పి.ఎ అధ్యక్షుడు యెడ్లశ్రీనివాస్, రాధారెడ్డి, మొగిలిచర్ల.శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వినతి పత్రం అందజేశారు,రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వందల సంఖ్యలో వచ్చిన ఉద్యోగులు వినతి పత్రాలను సమర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు 15సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారనిఅన్నారు, గత సంవత్సరం సెప్టెంబర్-13న ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాలను సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు సందర్శించారని గుర్తుకు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100రోజుల్లో మీ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని ఆనాడు హామీ ఇచ్చారని చెప్పారు, ఇచ్చిన మాటను నిలబెట్టుకోని తక్షణమే తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సమగ్రశిక్షకు సంబంధించిన రాష్ట్ర నలుమూలల నుంచి 11విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కాపాడుకోవాలి





**-చోద్యం చూస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు**

**-కబ్జాదారులు కబ్జా చేసిన భూములని స్వాధీనం చేసుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు**

**-చొప్పదండి ప్రజలు అనుకుంటే చెరువు శిఖం భూమిని కాపాడుకోవచ్చు.**

**-ఏఐఎఫ్.బీ ప్రజలకు పిలుపు**

**-బండారి శేఖర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతిపత్రం అందచేత**

**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 17 (అక్షరం న్యూస్ ):** శనివారం రోజున అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుంట చెరువు శిఖం చెరువు హద్దులు నిర్ణయించాలని ఆ తర్వాతనే మున్సిపల్ నుండి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని స్థానిక తహసీల్దార్,మున్సిపల్ కమీషనర్ లకు ఏఐఎఫ్ బీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఏఐ.ఎఫ్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలని గతంలోనే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా కూడా మున్సిపల్, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమి ని పట్టా భూమి అని చూపిస్తూ ప్లాట్స్ చేసి విక్రాయిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు కబ్జాదారులతో కుమ్మకు అయి తప్పుడు నివేదికలు ఇచ్చారాని ఆరోపించారు. చెరువు శిఖం భూమి పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్ముకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత స్థానికి తహసీల్దార్ రీసర్వే నిర్వహించి చెరువు శిఖం భూమిని కబ్జాదరులా నుండి కాపాడాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. భూముల ధరలు పెరగడంతో భూమాపియా కబ్జాదారులు చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. కబ్జాదారుల వెనుక ప్రజాప్రతినిధులు ఉండవచ్చు అని ఆరోపించారు. మా ఏఐఎఫ్ బి పార్టీగా రెండు సార్లు ఫిర్యాదులు ఇచ్చినా కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.చెరువులో ఉన్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలో రాజి పడకుండా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కుంట కుంట శిఖం చెరువుకు హద్దులు నిర్ణయించినాకే మున్సిపాలిటీ నుండి నిర్మాణం అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరువులు కబ్జాదారులకు కాపలాదారులుగా రెవిన్యూ, ఇగిగేషన్ , మున్సిపాలిటీ అధికారులు ఉంటున్నారని ఆరోపించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ యే పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయంచండి అని చెప్పిన ఎందుకు పెడచేవినా పెడుతున్నారని విమర్శించారు. బ్రాహ్మణ కుంట చెరువు కబ్జా గురవుతుందని అనేక మందికి తెలిసినా కూడా మౌనంగా ఉన్నారని అన్నారు. మా పార్టీగా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామజిక సంఘాలతో మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ కూడా రూపొందిస్తామని తెలిపారు. బ్రాహ్మణ కుంట చెరువుకు హద్దులు నిర్ణయించకుండా మున్సిపల్ కమిషనర్ నిర్మాణ అనుమతులు ఇస్తే కమిషనర్ పై ఆందోళన పోరాటలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, కె. బద్రినేత పాల్గొన్నారు.

# వైభవంగా తిల తైల ప్రత్యేక అభిషేక పూజలు

**- పరమశివునికి రుద్రాభిషేక పూజలు**

**- శనీశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది భక్తులు**



నాగర్ కర్నూల్ ఆగష్టు 17(అక్షరం న్యూస్): బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రావణమాసం పౌర్ణమి ముందు శని త్రయోదశి పురస్కరించుకొని శనివారం శ్రీసార్థాసప్త జేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు వైభవంగా సామూహికంగా భక్తులు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ గోన బుద్ధారెడ్డి గోనెగన్నారెడ్డి 12వ శతాబ్దానికి చెందిన అతి పురాతన శనేశ్వర ఆలయం ఈ క్షేత్రమని, ఈక్షేత్రం లో శనీశ్వర స్వామివారిని దర్శించిన,పూజించిన, ఆరాధించిన విశేష పుణ్యఫలితం అందుతుందని అన్నారు.ఈ క్రోధినామ సంవత్సరంలో నవగ్రహాలలో శని రాజుగా వ్యవహరిస్తున్నాడని,ఈ సంవత్సరం శనీశ్వర స్వామికి పూజలు చేసిన వారికి స్వామివారి అనుగ్రహం శీఘ్రంగా ప్రాప్తిస్తుందని అన్నారు. మీన రాశి నుండి మేష రాశి వరకు జన్మ రిత్యా గోచార రీత్యా ఉన్న భక్తులందరూ వివిధ ప్రాంతాల నుండి వచ్చి శని త్రయోదశి నాడు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు.అష్టమ శని అర్థష్టమా,ఏలినాటి శని, కుండలిలో గ్రహచార రీత్యా ఉన్న భక్తులు స్వామివారిని విశేషంగా కొలవాలని,శనివారం శ్రావణ ప్రదోషకాలం సాయంత్రం వేళలో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం విశేష పుణ్య ఫలితమని అన్నారు.భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,గ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు, జమ్మిఆకు,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. భక్తులకు నీటి వసతి అన్న ప్రసాద వసతిని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయకమిటీసభ్యులు, వీరశేకర్,ప్రభాకర్ చారి, పుల్లయ్య,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,జయంత్, సిబ్బంది గోపాల్ రెడ్డి వేద ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు,వేలది సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా వ్యవసాయ అధికారిగా మయాన్ మంజు ఖాన్..



**ఖమ్మం/వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్):** వైరా మండల వ్యవసాయ అధికారిగా మయాన్ మంజు ఖాన్ శనివారం వైరా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఏవో బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతన ఏవో మాట్లాడుతూ మండలములో వ్యవసాయ సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని ఏఈవోలు గ్రామాల్లో అందుబాటులో ఉంటారని ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని పేర్కొన్నారు. సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఓకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## వీరభద్రంకు నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్):** వైరాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పదిమల వీరభద్రం దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ రోశయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్ర మృతి బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదునూరి సీతారాములు, వాడపల్లి రామారావు, బోళ్ళ గంగారావు, రాచబంటి రామకృష్ణ, పొదిల పాపారావు, పొదిల బాబురావు, పదిమల జగదీష్, దొంతబోయిన నితీష్, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్యకు నివాళులర్పించిన మాజీ సర్పంచ్ పరికిపాలి శ్రీను



**ఖమ్మం/వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండల పరిధిలోని పెద్ద మునగాల అనారోగ్యంతో మృతి చెందిన మర్రి పుల్లయ్య 80.సం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లయ్య నిరుపేద కుటుంబంలో పుట్టిన నిజాయితీ గల కార్యకర్తగా పనిచేశారని రాజకీయంగా ఎప్పుడు నాతోనే ఉండేవారని తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి అండగా ఉంటానని కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలారి పాపయ్య, తలారి చందు, ముళ్ళగిరి ఆనందరావు, గురవయ్య, మర్రి గోపయ్య, దేగల తిరపయ్య, బాలరాజు, మల్లగిరి రత్తయ్య, నాగేస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బేషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలి...



**కాంగ్రెస్ నేత పరికపల్లి ఖమ్మం/ వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్మహిళల పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ ఖండించారు. ఈ సందర్భంగా పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచులు పౌరుషానికి నిదర్శనమైన టు వంటి మాతృమూర్తులను పట్టుకొని మహాలక్ష్మి స్కీం లో భాగంగా ఫ్రీ బస్సులలో బ్రేక్ డాన్సులు రికార్డ్ డాన్సు చేసుకోండి అని అనడం సభ్య సమాజం తలదించుకునే లాగా కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరూ దీనికి నిరసనగా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నాయకులను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15వ తారీకు లోపల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని గతంలో హరీష్ రావు సవాల్ చేసిన నేపథ్యంలో దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట చెప్పినట్టుగా మాట తప్పకుండా హామీ నెరవేర్చామని అన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 17/అక్షరంన్యూస్:** 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో ఉత్తమ సేవా పతకాలను అం దుకున్న ఎల్లారెడ్డి మునిసిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు జూనియర్ అసిస్టెంట్అంజయ్య కంప్యూటర్ ఆపరేటర్ ప్రదీప్ లను శనివా రం మునిసిపల్ కార్యాలయంలో మునిసిప ల్ కౌన్సిలర్లు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మ శ్రీకాంత్ అల్లంశ్రీను శ్ర వణ్ కుమార్ విద్యాసాగర్ పోచయ్య ప్యా లాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**- ఎస్సై డి, నరేష్**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 17:** సైబర్ మోసాలకు గురి కాకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. మండలంలోని వెల్ది గ్రామంలో సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు శనివారం రాత్రి సైబర్ మోసాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డయల్-100, సీసీ కెమెరాల వినియోగంతో పాటు గుట్కా, గంజాయి, డ్రగ్స్ కు యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, వృద్ధ తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని, తదితర అంశాలపై ఆట, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ క్రైమ్స్ నాటిక ప్రదర్శనతో సైబర్ మోసాలకు బలి కాకుండ వ్యవహరించాల్సిన తీరుపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 గురించి వివరించారు, గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకుఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళాబృందం ఇంచార్జీ ఏఎస్ఐఐ నాగమణి, హెడ్ కానిస్టేబుళ్లు విలియం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రత్నయ్య, యుగంధర్, వీరన్న, సురేష్, సుమారు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 17 (అక్షరం న్యూస్):** వేములవాడ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల్లో మరియు కళాశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ముందస్తు రాఖీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి కి గొప్ప విశేషం ఉన్నదని అతి ముఖ్యమైన పండుగని పేర్కొన్నారు. ప్రతి ఒకరి మధ్య సోదర భావం పెంపొందించడం కోసం రక్ష కడుతూ నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమందరం దేశానికి ధర్మానికి రక్షా అని చాటి చెప్పే విధంగా ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులు నంది శివకుమార్ గడప కిషోర్ రావు , వేముల నరేష్ చందనం రాజేష్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా డాక్టర్ పై అత్యాచారం చేయుటం హేయమైన చర్య..





**- వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్..**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 17 (అక్షరంన్యూస్):** వైరాలో ప్రైవేట్ హాస్పిటల్లో 24 గంటలు ఓపి సేవలు బంద్ చేసినారు. ఐఎంఏ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించినారు. కోటయ్య హాస్పిటలనుండి వైరా రింగ్ రోడ్ సెంటర్ వరకు భారీ ర్యాలీచేశారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేసాయి. వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ కలకత్తాలో మౌమి త్ అని వైద్య విద్యార్థిని పైశాచిక అత్యాచార్య%శీ% హత్య క్రూరత్వాన్ని ఖండిస్తున్నాను అని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జూనియర్ డాక్టర్ పై రేప్ చేసి హత్య చేయడం హేయమైన చర్యని ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లు మానప్రాణాలకు రక్షణ లేకపోవడం బాధాకరమని అన్నారు. బొంతు రాంబాబు, పారుపల్లి కృష్ణారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కోటయ్య,



డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, భార్గవ, భాస్కరరావు, ఆశాజ్యోతి హరిత, రాజేశ్వరి, అరుణ, లక్ష్మి, లయన్స్ సభ్యులు చింతోజు




నాగేశ్వరరావు, మాదినేని సునీత, కిషన్ రాయి తోటకూర శ్రీకాంత్, ఉన్నారు.

# తల్లాడ వైద్య అధికారి రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిరసన





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 17 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కోల్కత్త మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యార్థుని పై జరిగిన అమానుష దాడిని నిరసిస్తూ వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వైద్యో నారాయణ హరి అనే సూక్తిని నిజం చేస్తూ ప్రజల యొక్క ఆరోగ్య రక్షణ కోసం తమ యొక్క జీవితాలను త్యాగం చేస్తూ ఎంతోమంది వైద్యులు తమ యొక్క అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. వారిలో ముఖ్యంగా మహిళా వైద్యులు , నర్సింగ్ సిబ్బంది తమ యొక్క మానప్రాణాలను పణంగా పెట్టి ప్రజల యొక్క ఆరోగ్య రక్షణ కోసం కృషి చేస్తుంటే కొంతమంది మూరు?ల చర్యల వల్ల వైద్యుల యొక్క మనోధైర్యం కోల్పోయి ఈ వృత్తి అంటే మాకొద్దు అని పరిస్థితికి భయాందోళనలకు గురవుతున్నారు .ముఖ్యంగా ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాకుండా వైద్య కళాశాలలోనే వైద్యులకు ,సిబ్బందికి రక్షణ లేకుండా ఇలాంటి దుర్ఘటన జరగటం సభ్యసమాజానికి సిగ్గుచేటు .ఇలాంటి ఘటనలు ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి మరొకరు ఇలాంటి వాటికి పాల్పడాలంటే భయం అనేది కల్పించాలని , ఫాస్ట్ ట్రాక్టు కోర్టును ఏర్పాటు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నీలిమ, నీష్మ, శ్రీకాంత్ ,గోపి మహేశ్వరరావు ,విజయ చందర్ మరియు సిబ్బంది పెద్ద పుల్లయ్య, భద్రమ్మ ,శిరీష, జ్యోతి ,కృష్ణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609